## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:335 | బుధవారం జూలై 08, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00





## కాక్రోచ్ జనతాపార్టీ ఎక్స్ ఖాతాను పునరుద్ధరించండి: దిల్లీ హైకోర్టు

- సీజేపీ ఎక్స్ ఖాతా పునరుద్ధరించాలని హైకోర్టు ఆదేశం.
- నీట్ నేపథ్యంలో ఖాతాపై కేంద్రం నిషేధం విధించింది.
- పరీక్షలు ముగియడంతో నిషేధం ఎత్తివేయాలని కోర్టు సూచన.
- వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే పిటిషన్ దాఖలు. ఖాతాకు దాదాపు 2 లక్షల మంది ఫాలోవర్లు.

కాక్రోచ్ జనతా పార్టీకి చెందిన ఎక్స్ ఖాతా ను పునరుద్ధరించాలని దిల్లీ హైకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. నీట్ పేపర్ లీక్, రీ-టెస్ట్ సమయాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులలో గందరగోళం సృష్టించే అవకాశం ఉందనే కారణంతో ఆ పార్టీ ఎక్స్ ఖాతాపై నిషేధం విధించినట్లు కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా న్యాయస్థానానికి తెలిపారు. నీట్ పరీక్ష ఇప్పటికే ముగిసినందున.. నిషేధం తొలగించాలని కోర్టు ఆదేశించింది.

ఎజి 2లో ▶

## స్నేహితులకు 'కాపీరైట్' వర్తించదు

### ప్రబోవోతో మోదీ

- రామాయణ కాలం నుంచే భారత్-ఇండోనేసియా బంధం.
- "స్నేహితులకు కాపీరైట్‌లు ఉండవు": మోదీ.
- మోదీ పథకాలు అనుసరించామని ప్రబోవో వ్యాఖ్య.
- ఇండోనేసియాకు ఈవీఎంల అభివృద్ధిలో భారత్ సాయం.
- ఇండోనేసియాలో ఐఐఎం బెంగళూరు క్యాంపస్‌కు ఆమోదం.



రామాయణ కాలం నుంచి భారత్-ఇండోనేసియాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ బంధాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లడానికి ఇరుదేశాలు కృషి చేస్తున్నాయన్నారు. అక్కడి పార్లమెంటులో మోదీ ప్రసంగిస్తూ.. ఇరుదేశాల మధ్య బలమైన సహకారం ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, శ్రేయస్సుకు దోహదపడుతుందన్నారు. ఇండోనేసియా ఎన్నికల వ్యవస్థను ఆధునీకరించడంలో సహాయపడటానికి, ప్రత్యేకమైన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్‌ల అభివృద్ధికి భారత్ సాయం చేస్తుందన్నారు. పహల్గాం ఉగ్ర ఘటన సమయంలో భారత్‌కు అండగా ఉన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే, భారత ప్రభుత్వ పథకాలను కాపీ కొట్టామని ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాం అంతకుముందు చెప్పిన విషయాన్ని ప్రస్తావించిన మోదీ.. స్నేహితుల మధ్య 'కాపీరైట్‌లు' ఉండవని నవ్వుతూ వ్యాఖ్యానించారు.

పేజి 2లో ▶

## గుజరాత్ హైకోర్టు సంచలన తీర్పు

- 2008 వరుస బాంబు పేలుళ్ల కేసులో 38మందికి ఉరి
- మరో 11 మందికి యావజ్జీవ కారాగార శిక్ష విధింపు
- ప్రత్యేక కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు



2లో

## సాయికృష్ణ మృతి కేసు..

### సీఐని కృష్ణలంకలో విచారించేందుకు హైకోర్టు అనుమతి




అమరావతి: విజయవాడకు చెందిన సాయికృష్ణ మృతి కేసులో సీఐ నాగరాజు కస్టడీ నిబంధన సడలింపు పిటిషన్‌పై హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. అతడిని కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో విచారించేందుకు అనుమతించింది. ఈ నెల 9 నుంచి ఎనిమిది రోజుల పాటు విచారించేందుకు అంగీకరించింది. నాగరాజును రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో విచారించాలని ఇటీవల విజయవాడ కోర్టు తీర్పునిచ్చింది. ఈ క్రమంలో విజయవాడ కోర్టు విధించిన నిబంధనలు సడలించాలని సిట్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. నాగరాజును కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో విచారించేందుకు అనుమతిచ్చింది.

# ప్రజలకు మెరుగైన సేవలను అందించడమే లక్ష్యం

- రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్ దిశగా అడుగులు
- పరిపాలన వ్యవస్థను పూర్తి స్థాయిలో డిజిటలైజేషన్
- సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరేందుకు ఉపయుక్తం
- కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఆన్‌లైన్‌లోనే జీతాలు
- ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు




మిగతాది 2లో

## సంప్రదాయ హస్తకళా వారసత్వానికి ఆంధ్రా పుట్టినిల్లు

- హస్తకళలను ప్రపంచ నలుమూలలకు తీసుకెళ్దాం
- మార్కెట్ సౌకర్యం కల్పిస్తే ఉపాధితో పాటు, కళ సజీవంగా ఉంటుంది
- దేశ సంస్కృతి, సంప్రదాయాల కోసం హస్తకళను కాపాడాలి
- వారసత్వాన్ని సజీవంగా కొనసాగిస్తున్న తీరు అభినందనీయం
- కళాకారుల ఆరోగ్య రక్షణకు చర్యలు తీసుకోవాలి
- హస్తకళా మహోత్సవన్‌ను సందర్శించిన డిప్యూటీ సీఎం పవన్



ఏపీ హస్తకళలను ప్రపంచ నలుమూలలకు తీసుకెళ్దామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మార్కెటింగ్ ఇంకా పెంచగలిగితే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. విజయవాడ అంబేద్కర్ కళా వేదికలో నిర్వహించిన ఏపీ హస్తకళా మహోత్సవానికి పవన్ కల్యాణ్ హాజరయ్యారు. హస్తకళాకారులను అనారోగ్య సమస్యల నుంచి కాపాడాలన్నారు.

పేజి 2లో ▶

## ఏపీలో డిస్‌ప్లే ఫ్యాబ్ ఏర్పాటు చేయాలి: లోకేశ్

- శాంసంగ్‌తో మంత్రి లోకేశ్ కీలక భేటీ.
- ఏపీలో డిస్‌ప్లే ఫ్యాబ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి.
- ఏఐ డేటా సెంటర్ల అభివృద్ధిపై ప్రతిపాదనలు.
- విశాఖను ఎలక్ట్రానిక్స్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యం.
- అమరావతిలో శాంసంగ్ ఆర్‌అండ్‌డీ కేంద్రం కోరారు.



సియోల్: దక్షిణ కొరియా పర్యటనలో ఉన్న ఏపీ మంత్రి నారా లోకేశ్ హ్యుందాయ్ మోబిస్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్, అపాక్ట్, ఎల్జీ కెమ్, శాంసంగ్ వంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థల అధినేతలతో వరుస సమావేశాలు నిర్వహించారు. సియోల్ నగరంలో ప్రధాన పరిశోధన, అభివృద్ధి ఆవిష్కరణల కేంద్రమైన ప్రతిష్ఠాత్మక మాగోక్ సైన్స్ పార్క్‌ను సందర్శించారు. శాంసంగ్ సీనియర్ డైరెక్టర్ హెలెనా పార్క్‌తో భేటీ అయ్యారు.

పేజి 2లో ▶



2లో

## పార్టీ పేరు ఖరారుపై దిల్లీ హైకోర్టును ఆశ్రయించిన కవిత

- పార్టీ పేరు కోసం హైకోర్టులో కవిత పిటిషన్.
- 'తెలంగాణ రక్షణ సమితి' పేరు కోరిన కవిత.
- టీఆర్ఎస్‌ను పోలిన పేరు వద్దని ఈసీ అభ్యంతరం.
- ముందుగా ఈసీకి సమాధానం ఇవ్వాలని కోర్టు సూచన.
- ఈసీ ప్రక్రియలో జోక్యం చేయలేమని హైకోర్టు వ్యాఖ్య.

## సింగరేణి చేతికి తాడిచర్ల-2 బొగ్గు గనులు: కిషన్‌రెడ్డి




2లో

- తాడిచర్ల-2 గనులను సింగరేణికి కేటాయింపు.
- ప్రధాని మోదీ అంగీకరించినట్లు కిషన్‌రెడ్డి వెల్లడి.
- 182 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వల అంచనా.
- మరో 40--50 ఏళ్లు బొగ్గు ఉత్పత్తికి అవకాశం.

జనసముద్రం



## పందిరి మామిడి నీరా ప్రాజెక్ట్ యూనిట్‌ను పరిశీలించిన మంత్రి కొల్లు రవీంద్రలి

జన సముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జులై.07.






**- సీఎం చంద్రబాబు నాయకత్వంలో గీత కార్మికుల అభ్యున్నతే లక్ష్యంగా నీరా ప్రాజెక్ట్ అమలు**
**- గీత వృత్తికి ఆధునిక రూపం తీసుకొస్తున్న కూటమి ప్రభుత్వం**
**- రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి మరియు శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు**

అల్లూరి సీతారామరాజు జిల్లా, పందిరి మామిడి గ్రామం... జూలై 7: గీత కార్మికుల జీవనోపాధిని మెరుగుపరచడం, సంప్రదాయ గీత వృత్తికి ఆధునిక రూపం కల్పించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న నీరా ప్రాజెక్ట్ భవిష్యత్తులో గీత కార్మికుల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకువస్తుందని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ రోజు ఉదయం ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీ కొల్లు రవీంద్ర , రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి , పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ , తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు రుడా చైర్మన్ శ్రీ బొడ్డు వెంకటరమణ చౌదరి , రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కుడుపూడి సత్తిబాబు , గౌడ కార్పొరేషన్ చైర్మన్ కృష్ణాజిల్లా తెదేపా అధ్యక్షులు శ్రీ వీరంకి గురుమూర్తి మరియు రాష్ట్ర గౌడ మరియు శెట్టిబలిజ కార్పొరేషన్ల డైరెక్టర్లు మరియు అధికారులతో కలిసి అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలంలోని పందిరి మామిడి ప్రాంతంలో ఏర్పాటు చేసిన నీరా ప్రాజెక్ట్ యూనిట్‌ను పరిశీలించారు. యూనిట్‌లో నీరా సేకరణ, ప్రాసెసింగ్, నిల్వ విధానాలను పరిశీలించి అధికారులతో వివరాలు తెలుసుకున్నారు.

అనంతరం మీడియాతో మాట్లాడిన వారు, తాటి, ఈత చెట్ల నుంచి లభించే సహజసిద్ధమైన, ఆల్కహాల్ రహిత ఆరోగ్య పానీయం నీరాకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తోందన్నారు. గీత వృత్తిలో ఆధునిక సాంకేతికతను ప్రవేశపెట్టి, ఆధునిక పనిముట్ల వినియోగంతో కార్మికుల శ్రమను తగ్గిస్తూ ఆదాయాన్ని పెంచే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆదరణ-3 పథకం కింద టాడీ టాపర్స్‌కు టీవీఎస్ మోపెడ్‌లు, ఆధునిక పరికరాలు అందజేయడానికి ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసిందన్నారు. నీరా సేకరణ, ప్రాసెసింగ్, నిల్వ కోసం అత్యాధునిక యూనిట్లు ఏర్పాటు చేయడంతో పాటు గీత కార్మికులకు స్వయం ఉపాధి అవకాశాలను విస్తరిస్తున్నట్లు పేర్కొన్నారు. నీరాతో పాటు తాటి బెల్లం, పామ్ హనీ, పామ్ షుగర్ వంటి విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి ప్రోత్సాహం అందిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. అలాగే పర్యాటక ప్రాంతాలు, ప్రధాన నగరాల్లో నీరా కేఫ్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతున్న నమూనాలను అధ్యయనం చేసి ఆంధ్రప్రదేశ్‌లో మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, గీత కార్మికులకు ప్రమాద బీమా, సంక్షేమ పథకాలు, ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వివరించారు.

సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంప్రదాయ గీత వృత్తికి ఆధునిక రూపం తీసుకువచ్చి యువతను ఆకర్షించడంతో పాటు గీత కార్మికుల ఆదాయాన్ని పెంచి వారి కుటుంబాలకు ఆర్థిక స్థిరత్వాన్ని కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్లు శౌంఠి శివరామ ప్రసాద్ గౌడ్ మరియు మట్ట మంగరాజు ఎ నారాయణ గౌడ్ వై లక్ష్మీ శైలజ గౌడ్ బడుగు శ్రీకాంత్ గౌడ్ తుమ్మల చంగయ్య మట్టా ప్రకాష్ గౌడ్ పామర్తి వెంకటరామయ్య గౌడ్ వరమహాలక్ష్మి గౌడ్, ఇందిరా ప్రియదర్శిని వెలగాన సూర్యారావు భాస్కర్ గౌడ్ మరియు రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్లు గీత కులాల నాయకులు పాల్గొన్నారు

## ఐశ్వర్యం నీడలో అప్పుల బతుకులు!

సంపద పోగుపడుతోంది, సామాన్యుల సంక్షేమం సన్నగిల్లుతోంది! వృద్ధిరేటు, ద్రవ్యోల్బణం శాతాలు మొదలైన స్థూల ఆర్థిక సూచికలు భారత ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యదాయకంగా, పురోగమన పథంలో ఉన్నదని మనకు విదితం చేస్తాయి. సగటు కుటుంబ బడ్జెట్‌ను పరిశీలించండి. స్థూల ఆర్థిక సూచికలు ఆవిష్కరిస్తున్న దృశ్యానికి భిన్నమైన వాస్తవ చిత్రం మనకు కనపడుతుంది. స్పష్టంగా చెప్పాలంటే మన దేశ ఆర్థిక వ్యవస్థ ఏమంత శ్రేయోదాయకంగా లేదు. సంపద సృష్టికర్తలైన అత్యధిక ప్రజలకు నిజమైన సంక్షేమం లభించడం లేదు. గత పన్నెండు సంవత్సరాలుగా ఆర్థిక వ్యవస్థ సృష్టిస్తున్న సంపద, వ్యక్తిగత కొనుగోలు శక్తి-- ఒక వ్యక్తి తన ఆదాయంతో సమకూర్చుకోగల సరుకులు, సేవలు-- మధ్య అతి ముఖ్యమైన లంకె తెగిపోయింది.

అనేక వృత్తులు, ఉద్యోగాలలో వాస్తవ వేతనాలు (ద్రవ్యోల్బణానికి అనుగుణంగా సర్దుబాటు చేసినవి) పెరగలేదు. అసంఖ్యాక శ్రామిక కుటుంబాలు తమ జీవన వ్యయాలకు రుణాలు తీసుకోవల్సిన అగత్యంలో ఉన్నాయి. ఇదొక నిష్ఠుర నిజం. క్రెడిట్ కార్డు రుణాలపై ఆధారపడుతున్న వారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. అంతకంటే ముఖ్యంగా పదే పదే ఆ రుణాలు తీసుకోవడమూ పెరుగుతోంది. బంగారు ఆభరణాలు మొదలైన స్త్రీ ధనాన్ని తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవడమూ విరివిగా జరుగుతోంది. స్తంభించిన వేతనాలు, పెరుగుతున్న వినియోగ వ్యయాలకు మధ్య అంతరాన్ని పూడ్చుకునేందుకు రుణాలు చేయడం తప్పనిసరి అయిపోయింది. వర్తమాన జీవన వాస్తవమిది. మన సమాజంలో ఇప్పుడు వేతన--రుణ సంక్షోభం ఎంత తీవ్రంగా ఉన్నది ఆ కఠోర వాస్తవం స్పష్టం చేస్తోంది. వేతనాలు వస్తున్నాయి. అవి సరిపోవడం లేదు. అప్పులు చేయడం అనివార్యమవుతోంది. విశేషమేమిటంటే అవి సులభంగా లభిస్తున్నాయి. వాటిని తీర్చడమే సమస్యవుతోంది. వేతన ఆదాయం జీవన వ్యయాలకు సరిపోకపోవడమే అందుకు కారణం. తత్ఫలితంగా శ్రామిక శ్రేణులు అపాయకరమైన ఆర్థిక దుస్థితిలోకి జారిపోతున్నాయి.

## ల్యాండ్ పూలింగ్ జరిగే గ్రామాల రైతులకు రుణమాఫీ: మంత్రి నారాయణ

మొదటి పేజీ తరువాయి

ఇనాం భూముల కోసం దేవాదాయశాఖకు రూ.159 కోట్లు చెల్లించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అమరావతి 25 టౌన్‌షిప్‌ల్లో ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ఉండేలా చూడాలని సీఎం దిశానిర్దేశం చేశారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. రాత్రిలోగా భూములివ్వనివారికి రేపు భూ సేకరణ అమలు చేస్తామన్నారు. ఇప్పటికే ల్యాండ్ అక్విజిషన్ నోటిఫికేషన్ 2.5 ఎకరాలకు అమలు చేస్తున్నామని తెలిపారు.

## ఏపీలో డిస్‌ప్లే ఫ్యాబ్ ఏర్పాటు చేయాలి: లోకేశ్

మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో డిస్‌ప్లే ఫ్యాబ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఐఎస్ఎం 2.0, ప్రత్యేక సెమీకండక్టర్, డిస్‌ప్లే ఫ్యాబ్ పాలసీ ద్వారా మద్దతిస్తామన్నారు. ఫుల్ ఏఐ-కంప్యూట్ స్టాక్ కోసం ఏపీని శాంసంగ్ కేంద్రంగా మార్చాలని కోరారు.

"ఏపీలో ఏఐ-రెడీ హైపర్‌స్కేల్ డేటా సెంటర్లు అభివృద్ధి చేయాలి. ఏఐ-సర్వర్ తయారీని స్థానికీకరించి, లోకల్ సర్వర్ సర్వీసింగ్ హబ్ పెట్టాలి. విశాఖలోని క్లస్టర్ కేంద్రంగా కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ ఏర్పాటు చేయాలి. మొబైల్స్ కోసం ఓఎస్ఏటీ కేంద్రం ఏర్పాటును పరిశీలించాలి. ఏపీలో మొబైల్, డివైసెస్ బ్యాటరీ కేంద్రం ఏర్పాటు చేయాలి. శాంసంగ్ ఆర్అండ్‌డీ విభాగాన్ని అమరావతి క్వాంటం వ్యాలీలోకి తీసుకురావాలి" అని మంత్రి లోకేశ్ కోరారు. డెడికేటెడ్ శాంసంగ్ సిటీని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

## పార్టీ పేరు ఖరారుపై ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన కవిత

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: పార్టీ పేరు ఖరారుపై కల్వకుంట్ల కవిత దిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తెలంగాణ రక్షణ సమితి పేరు తన పార్టీకి కేటాయించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. తమ పార్టీ పేరును ఖరారు చేయడానికి ఎన్నికల సంఘం అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ జూన్ 23న లేఖ పంపిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. తమకు ప్రత్యామ్నాయమైన పార్టీ పేర్లు చెప్పాలి తప్ప.. టీఆర్ఎస్ వచ్చే విధంగా ఎలాంటి పేరు ఉండొద్దని ఈసీ తెలిపిందని కోర్టు దృష్టికి తెచ్చారు. తెలంగాణ రక్షణ సేన పేరు టీఆర్ఎస్‌కు అర్థం వచ్చేలా ఉందని, ఈసీ నోటీసుకు సరైన రీతిలో సమాధానం చెప్పాలని దిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. ఈసీకి సమాధానాలు చెప్పాకే కోర్టుకు రావాలని కవితకు సూచించింది. పిటిషన్ విచారణకు చేపట్టడమంటే ఈసీ విధుల్లో జోక్యం చేసుకోవడమేనని న్యాయస్థానం అభిప్రాయపడింది.

## సింగరేణి చేతికి తాడిచర్ల-2 బొగ్గు గనులు: కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: తాడిచర్ల-2 బొగ్గు గనుల్ని సింగరేణికి ఇవ్వడానికి ప్రధాని మోదీ అంగీకరించినట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఆ బొగ్గు గనులకు సంబంధించి ఈ రోజే తాను సంతకం చేసినట్లు చెప్పారు. తాడిచర్ల-2లో 182 మి.టన్నుల బొగ్గు ఉత్పత్తికి అవకాశముందన్నారు. మరో 40-50 ఏళ్లపాటు బొగ్గు ఉత్పత్తి చేయొచ్చన్నారు. "ఇతర రాష్ట్రాల్లో సింగరేణి సంస్థ బొగ్గు వేలంలో పాల్గొనేలా చేస్తున్నాం. నైని కోల్ బ్లాక్‌లో 340 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఇవి దాదాపు 30-35 ఏళ్లు సరిపోతాయి. నైని కోల్ బ్లాక్‌లో ఏటా 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి కోసం సింగరేణికి అవకాశం కల్పించాం. బొగ్గు ఉత్పత్తితో సింగరేణికి రూ.75 వేల కోట్ల రెవెన్యూ వచ్చే అవకాశం ఉంది. తాడిచర్ల -2 బొగ్గుగనులను సింగరేణికి ఇవ్వాలని గతంలో చాలా మంది సీఎంలు లేఖలు రాసినా ప్రయోజనం లేకపోయింది. తన వంతుగా సింగరేణికి అన్ని రకాలుగా అండగా ఉంటున్నా" అని కిషన్‌రెడ్డి తెలిపారు.

# గుజరాత్ హైకోర్టు సంచలన తీర్పు

మొదటి పేజీ తరువాయి

అహ్మదాబాద్,జూలై7: దేశాన్ని ఉలిక్కిపడేలా చేసిన 2008 అహ్మదాబాద్ వరుస బాంబు పేలుళ్ల కేసులో గుజరాత్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ప్రత్యేక కోర్టు 2022లో విధించిన శిక్షలను సమర్థిస్తూ 38 మంది దోషులకు ఉరిశిక్షను, మరో 11 మందికి యావజ్జీవ కారాగార శిక్షను హైకోర్టు మంగళవారం ఖరారు చేసింది. ఈ కేసులో దాఖలైన అప్పీళ్లపై సుదీర్ఘ విచారణ అనంతరం న్యాయస్థానం ఈ తీర్పును వెలువరించింది 2008, జులై 26న అహ్మదాబాద్‌లో కేవలం 70 నిమిషాల వ్యవధిలో 21 చోట్ల బాంబు దాడులతో ఉగ్రవాదులు విరుచుకుపడ్డారు. ఈ దాడుల్లో 56 మంది మరణించగా, 246 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఆ తర్వాత సూరత్‌లో పేలని బాంబులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మొత్తం 78 మందిపై విచారణ జరగగా, 2022లో ప్రత్యేక కోర్టు 49 మందిని దోషులుగా తేల్చి, 28 మందిని నిర్దోషులుగా విడుదల చేసింది. ఉరిశిక్ష అమలుకు హైకోర్టు ధ్రువీకరణ తప్పనిసరి కావడంతో రాష్ట్ర ప్రభుత్వం శిక్షల నిర్ధారణ కోసం హైకోర్టును ఆశ్రయించింది. జస్టిస్ అల్పేష్ కొగ్జే, జస్టిస్ సమీర్ దవేలతో కూడిన గుజరాత్ హైకోర్టు ధర్మాసనం గత రెండున్నరేళ్లుగా దాదాపు 248 సార్లు అప్పీళ్లపై విచారణ జరిపి మంగళవారం తుది తీర్పు వెల్లడించింది. . 38 మందికి మరణశిక్ష, 11 మందికి జీవితఖైదు విధిస్తూ 2022లో ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సమర్థించింది. కిందికోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను కొట్టివేసింది. ఈ పేలుళ్లలో మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు, గాయపడినవారికి రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని గుజరాత్ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. మార్చి 31, 2027లోగా పరిహార చెల్లింపులు పూర్తి చేయాలని పేర్కొంది. నిషేధిత ఇండియన్ ముజాహిదీన్ , సిమి ఉగ్రవాద సంస్థల కుట్రను ప్రాసిక్యూషన్ నిరూపించగలిగింది. దేశద్రోహం, హత్య నేరాలతో పాటు కఠినమైన ఉగ్రవాద నిరోధక చట్టం 'ఉపా' కింద దోషులుగా న్యాయస్థానం తేల్చింది. కాగా, దేశ చరిత్రలోనే ఒకే కేసులో ఇంతపెద్ద సంఖ్యలో 38 మందికి ఉరిశిక్షలు ఖరారు కావడం ఇదే ప్రథమం.2008 జులై 26న అహ్మదాబాద్‌లో 21 చోట్ల జరిగిన వరుస పేలుళ్లలో 56 మంది ప్రాణాలు కోల్పోయారు. 246 మంది గాయపడ్డారు. నగరవ్యాప్తంగా ఆసుపత్రులు సహా పలుచోట్ల పేలుళ్లు జరగ్గా రెండ్రోజుల తర్వాత సూరత్ లోనూ బాంబులు గుర్తించారు. ఇక పేలుళ్ల శబ్దాలకు సమీపంలో ఉన్నవారు కొంతకాలం వినికిడి శక్తి కోల్పోయారు. దర్యాప్తులో భాగంగా అహ్మదాబాద్ నగర నేరవిభాగం 100 మందిని నిందితులుగా పేర్కొంది. 78 మందిపై విచారణ చేపట్టింది. 2022లో ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పులో 49 మందిని దోషులుగా నిర్ధరించింది. 28 మందిని నిర్దోషులుగా విడుదల చేసింది. అప్రూవర్‌గా మారిన ఒక నిందితుడికి క్షమాభిక్ష ప్రసాదించింది. తొలుత ఇచ్చిన వాంగ్మూలాలు ఉపసంహరించుకున్న మరో నలుగురు అప్రూవర్ల కు శిక్ష విధించింది. 2002లో జరిగిన గోద్రా అనంతర అల్లర్లకు ప్రతీకారంగానే ఈ దాడులు జరిపినట్లు నాడు వార్తలు వచ్చాయి. తర్వాత ఇండియన్ ముజాహిదీన్ బాధ్యత ప్రకటించుకుంది. ఈ కేసు విచారణ సమయంలో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. 24 మంది నిందితులు టన్నెల్ తవ్వి జైలు నుంచి తప్పించుకునేందుకు యత్నించారు. అయితే ఆ కుట్రను పోలీసులు భగ్నం చేశారు.

## స్నేహితులకు 'కాపీరైట్' వర్తించదు

మొదటి పేజీ తరువాయి

**మోదీ పథకాలు కాపీ కొట్టా..**

జకార్తాలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో అధ్యక్షుడు ప్రబోవో మంగళవారం ఉదయం మాట్లాడుతూ.. ప్రధాని మోదీపై ప్రశంసలు కురిపించారు. ఎన్నో ఏళ్లుగా మోదీని నిశితంగా గమనిస్తున్నానని.. ఆయన చేపట్టిన అనేక కార్యక్రమాలు, పథకాలను కాపీ కొట్టానని అన్నారు. రెండు దేశాల్లో జనాభా ఎక్కువ ఉండడం, ప్రకృతి విపత్తులు వంటి సమస్యల నేపథ్యంలో వాటిని అధిగమించడానికి భారత్ అనుసరించే పద్ధతులను తాము కూడా పాటిస్తామన్నారు. మోదీ చేపట్టే కార్యక్రమాలలో దేనిపైనా కాపీరైట్ లేకపోవడం సంతోషంగా ఉందంటూ చిరునవ్వులు చిందించారు.

ఇండోనేసియాలో ఐఐఎం బెంగళూరు క్యాంపస్!

ప్రధాని మోదీ ఇండోనేసియాలో పర్యటిస్తున్న క్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కీలక ప్రకటన చేశారు. ఆ దేశంలో ఐఐఎం బెంగళూరు క్యాంపస్ ఏర్పాటుకు ప్రధాని మోదీ ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు.

## కాక్రోచ్ జనతాపార్టీ ఎక్స్ ఖాతాను పునరుద్ధరించండి: దిల్లీ హైకోర్టు

మొదటి పేజీ తరువాయి

తమ పార్టీ ఎక్స్ ఖాతాను పునరుద్ధరించాలని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ ఆదేశాలు జారీ చేసింది. అనధికారిక పొలిటికల్ క్యాంపెయిన్‌ను ప్రారంభించిన వారం రోజుల్లోనే తమ 'ఎక్స్' ఖాతాను నిలిపివేశారని దీప్కే పిటిషన్‌లో తెలిపారు. నిలిపివేసే సమయానికి ఆ ఖాతాకు దాదాపు రెండు లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. సీజేపీ పేరిట వెబ్‌సైట్ కూడా ప్రారంభించారు.

## సంప్రదాయ హస్తకళా వారసత్వానికి ఆంధ్రా పుట్టినిల్లు

మొదటి పేజీ తరువాయి



తొలుత అందరికీ ఆరోగ్య పరీక్షలు చేయించాలని, హస్తకళాకారుల పిల్లలు చదువుకునేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. వంశపారంపర్యంగా వచ్చిన కళను ముందుకు తీసుకెళ్లడం కూడా ముఖ్యమే. హస్తకళా రంగాలు భారతదేశ మూలాలు. దేశ సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగాలంటే హస్తకళను, చేనేతను కాపాడుకోవాల్సి ఉందన్నారు. ఒక జాతి గొప్పతనం.. నిర్మించిన భవనాల్లో కాదు.. కళాకారుల్లో కనిపిస్తుంది. కళాకారుల ప్రతిభ.. వారి కష్టాన్ని గుర్తించడానికే ఇక్కడికి వచ్చాను. సంప్రదాయ హస్తకళా వారసత్వానికి ఆంధ్రప్రదేశ్ పుట్టినిల్లు. అద్భుత కళల వెనుక లక్షల మంది కళాకారుల కృషి ఉంది. వస్తువుల తయారీ మాత్రమే కాదు.. వారసత్వాన్నీ సజీవంగా ఉంచుతున్నారు. తరతరాల సంప్రదాయాన్ని కళాకారులు కాపాడుతున్నారని అభినందించారు.రాష్ట్రంలో 2 లక్షల మందికిపైగా కళాకారులున్నారు. గ్లోబల్ మార్కెట్‌కు అనుసంధానం చేస్తూ హస్తకళా రంగానికి కొత్త దశను తీసుకొస్తాం. వదిలేసిన వస్త్రాలు కూడా వ్యర్థం కాకుండా వస్తువుల తయారీ చూస్తున్నాం. డబ్బు సంపాదనే కాదు.. పర్యావరణ పరిరక్షణ కూడా ప్రాముఖ్యంగా తీసుకుంటున్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా హస్తకళా రంగం కూడా అభివృద్ధి చెందాలి. మారుమూల గ్రామంలోని కళాకారుడి కృషి.. ప్రపంచానికి చేరాలనేదే ప్రభుత్వ లక్ష్యం. వోకల్ ఫర్ లోకల్ మాత్రమే కాదు.. లోకల్ టు గ్లోబల్ లక్ష్యంగా పని చేద్దామని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

సంప్రదాయ హస్తకళా వారసత్వానికి ఏపీ పుట్టినిల్లు అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఒక జాతి గొప్పతనం నిర్మించిన భవనాల్లో కాదని, కళాకారుల్లో కనిపిస్తుందని అభివర్ణించారు. కళాకారుల అద్భుత ప్రతిభను, వారి కష్టాన్ని గుర్తించడానికి తాను ఈ కార్యక్రమానికి వచ్చానని తెలిపారు. హస్తకళాకారుల వస్తువుల తయారీ మాత్రమే కాకుండా, వారసత్వాన్ని సజీవంగా ఉంచుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా, రామాయణంలోని రావణ సంహార ఘట్టాన్ని తోలుబొమ్మలాట కళాకారులు ప్రదర్శించిన తీరును పవన్ కల్యాణ్ అభినందించారు. ప్రతి స్టాల్‌ను సందర్శించి, హస్తకళా ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా కళాకారులను వ్యక్తిగతంగా పవన్ కల్యాణ్ ప్రోత్సహించారు. కళాకారులతో కలిసిపోయి, వారి నైపుణ్యాలను ప్రశంసించారు. వారి విజయాలు, సవాళ్ల గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. కళాకారుల కోరిక మేరకు, క్లస్టర్ల వారీగా గ్రూప్ ఫోటోలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఏపీ హస్తకళల అభివృద్ధికి తమ ప్రభుత్వం అవసరమైన మద్దతును అందిస్తోందని స్పష్టం చేశారు. పర్యావరణ పర్యాటకం, ఆలయ పర్యాటకం తరహాలో హస్తకళల పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం తెలిపారు. కళాఖండాలను సృష్టించే కళాకారులకు తగిన గుర్తింపు లభించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. కళాకారుల పోరాటాలను ప్రపంచానికి పరిచయం చేయడానికి ప్రత్యేక డాక్యుమెంటరీలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. వీబీజీ రామ్ జీ పథకం కింద క్లస్టర్ల వారీగా ఉమ్మడి సౌకర్యాల కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. హస్తకళల పరిరక్షణకు సాధ్యమైన అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. హస్తకళాకారుల ఆరోగ్య పరిరక్షణ కోసం క్లస్టర్ల వారీగా నిరంతర వైద్య శిబిరాలను నిర్వహించాలని సూచించారు.ఆంధ్రప్రదేశ్ హస్తకళల ఉత్సవంలో మొదటి అడుగుగా కాకినాడకు చెందిన తోలుబొమ్మలాట కళాకారులు ఏర్పాటు చేసిన స్టాల్‌ను పవన్ కల్యాణ్ సందర్శించారు. సనాతన ధర్మం గొప్పతనాన్ని చాటిచెప్పేలా రూపొందించిన రామాయణ, మహాభారత, భాగవత కళారూపాలను పరిశీలించారు. తోలుబొమ్మలాట కళాకారులు ప్రదర్శించిన రావణ వధ ఘట్టం అందరినీ ఆకట్టుకుంది. సంప్రదాయంగా తోలుబొమ్మలాటను జీవనోపాధిగా చేసుకున్న తమ కుటుంబాలు, ఇప్పుడు అంతర్జాతీయ స్థాయి ప్రదర్శనలు ఇచ్చే స్థాయికి చేరుకున్నాయని కళాకారులు వివరించారు. ఈ కళారూపాల గొప్పతనాన్ని ప్రదర్శించడానికి, రాబోయే గోదావరి పుష్కరాల సమయంలో ప్రత్యేక తోలుబొమ్మలాట ప్రదర్శనలు ఏర్పాటు చేస్తామని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. ఉప్పాడ చీరల స్టాల్‌ను పవన్ కల్యాణ్ సందర్శించారు. తన సతీమణి అన్నా కొణిదెల కోసం మూడు ఉప్పాడ జామ్దానీ పట్టు చీరలను కొనుగోలు చేశారు. అరటి పీచుతో చేసిన హ్యాండ్‌బ్యాగులు, ఇతర పర్యావరణ అనుకూల ఉత్పత్తులపై ప్రత్యేక ఆసక్తి కనపరిచారు. కళాకారుల నుంచి ఉత్పత్తి పద్ధతుల గురించి ఆరా తీసి, వారి నుంచి ఒక హ్యాండ్‌బ్యాగ్‌ను కొనుగోలు చేశారు. తిరుపతి చెక్క శిల్పకారులు రూపొందించిన చెక్క బొమ్మల స్టాల్‌ను సందర్శించారు. కళాకారుల అద్భుతమైన కళాఖండాలను ప్రశంసించి, వారి నుంచి వేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని కొనుగోలు చేశారు. శ్రీకాళహస్తికి చెందిన కలంకారి వస్త్రాల స్టాల్ వద్ద, కలం కలంకారి కళతో రూపొందించిన వస్త్రాలు, పరుపుల షీట్లు పవన్ దృష్టిని ఆకర్షించాయి. కలంకారి నేత కళాకారుల కఠోర శ్రమ గురించి ప్రతిఒక్కరూ తెలుసుకునేలా వీడియో డాక్యుమెంటరీలను రూపొందించాలని అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు.

# ఎల్కతుర్తిలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం,

- వర్గీకరణ ఫలాలు ప్రతి మాదిగ బిడ్డ అందుకోవాలి
- పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా

**ఎల్కతుర్తి, జూలై 7(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమం ద్వారా సాధించిన ఫలాలు ప్రతి మాదిగ బిడ్డకు అందాలని ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల కోఆర్డినేటర్ అడ్డూరి అనిల్ మాదిగ అన్నారు.ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఎల్కతుర్తిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ముందుగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి, అనంతరం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్డూరి అనిల్ మాదిగ మాట్లాడుతూ, మూడు దశాబ్దాలకు పైగా సాగిన నిరంతర ఉద్యమ ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని తెలిపారు. ఈ విజయ ఫలాలు ప్రతి మాదిగ కుటుంబానికి చేరేలా అందరూ చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన జాతి మాదిగ జాతేనని, ఆ పోరాటానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సమర్థ నాయకత్వం వహించి అనేక హక్కులను



సాధించారని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గుండె జబ్బుల బాధితుల కోసం జరిగిన ఉద్యమాల ఫలితంగానే ఆరోగ్యశ్రీ పథకం అమలులోకి వచ్చిందని, అలాగే వృద్ధులు, వితంతువులు, వికలాంగుల పెన్షన్ల పెంపులో కూడా ఎమ్మార్పీఎస్ ఉద్యమాల పాత్ర కీలకమని పేర్కొన్నారు.దళితుల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం ఎమ్మార్పీఎస్ నిరంతరం ఉద్యమాలు కొనసాగిస్తోందని, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలనే డిమాండ్‌తో దేశవ్యాప్తంగా పోరాటం కొనసాగుతోందని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ సాధించిన



ఐక్యతతోనే ఆ హక్కును కూడా సాధించుకోవాలని ప్రతి దళిత యువకుడు ఉద్యమంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.యువత విద్య, ఉపాధి, ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని, ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించాలని సూచించారు.సామాజిక న్యాయం పూర్తిగా సాధించే వరకు ఎమ్మార్పీఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగ, ఎల్కతుర్తి సర్పంచ్ మునిగడప లావణ్య--శేషు, చింతలపల్లి సర్పంచ్ బొంకూరి రజిత, ఇంద్రనగర్ సర్పంచ్ అంబాల రాజ్‌కుమార్, మాదిగ జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు బొంకూరి వంశీ మాదిగ, సీనియర్ నాయకులు, గ్రామ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ఓటర్లకు అవగాహన కల్పించిన మందలపు సాయి బాబా చౌదరి

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జులై 8**

కూకట్పల్లి కేపీహెచ్‌బీ, భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ఆదేశాల మేరకు కేపీహెచ్‌బీ కాలనీ వసంతనగర్ డివిజన్ పరిధిలోని గోపాలనగర్, విశ్వాంబరి, శ్రీలా, శిల్పా ఎవెన్యూ, ఎస్ఎంఆర్ సిటీ కాలనీల్లో సోమవారం ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో బీఎల్ఓలు, బీఎల్ఏలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రాముఖ్యతను వివరించారు. అర్హులైన ప్రతి ఓటరు తమ పేరు ఓటరు జాబితాలో నమోదైందో లేదో పరిశీలించుకోవడంతో పాటు, అవసరమైన సవరణలు, మార్పులు, చేర్పులను నిర్దేశిత దరఖాస్తుల ద్వారా వెంటనే పూర్తి చేయాలని సూచించారు.



ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని ఫారాలను త్వరితగతిన సమర్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి, బీఎల్ఓలు, బీఎల్ఏలు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుసుమ హరినాథ్ బాబా దేవాలయం నిర్మాత కూడా రామదాసు గారే.

**జనసముద్రం న్యూస్ జూలై 7 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

రామాలయానికి దక్షిణ దిక్కులో ఉండి శివాలయానికి సమీపంలో ఉన్న గుట్టపై శ్రీ కుసుమహర్నాథ్ బాబా దేవాలయం నిర్మాణం చేసి సుమారు 100 ఏళ్లు కావస్తోంది. హరినాథ్ బాబా గారి భక్తుడైన పోలిశెట్టి.రామదాసు గారు ఈ దేవాలయాన్ని నిర్మాణం చేయించారు. రిజిస్ట్రార్ ఆఫీసులో ఉద్యోగం చేస్తున్న రామదాసు గారు రిజిస్టార్ ఆఫీస్ కు పని మీద వచ్చిన వారినిబాబా గారికి భూదానం చేయమని కోరుతూ ఉండేవారు. ఈ కారణంగా సుమారు 150 ఎకరముల భూమి హరినాథ్ బాబా గారి పేరున రిజిస్టర్ అయ్యింది. దీనిలో సుమారు 47 ఎకరముల భూమి భద్రాచలం పట్టణంలో నేఉన్నది. భద్రాచలం వచ్చిన భక్తుల లో అధిక శాతం రామాలయానికి అతి సమీపంలో ఉన్న కుసుమ హరినాథ్ బాబా దేవాలయాన్ని కూడాదర్శించుకుంటారు. రామదాసు బాబా గారి భక్తుడు కావడం వల్ల అనేక వ్యయ ప్రయాసలతో తన కష్టార్జితంతో పాటు భక్తుల సహాయ సహకారాలతో గుట్టపైన బాబాగారి దేవాలయం నిర్మాణం చేయడం జరిగింది. వందల కోట్ల రూపాయల వ్యయంతో భద్రాచలంరామాల యం పునరుద్ధరణ చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రామాలయంతో పాటు శ్రీ కుసుమ




హరినాథ్ బాబా దేవాలయ పునరుద్ధరణకు ముందుకు రావడం ముఖ్యమంత్రి గారికి అభివందనలు తెలియజేస్తున్నట్లు బాబా గారి భక్తులు,

శ్రీ కుసుమ హరినాథ్ బాబా ధర్మకర్తల మండలి పూర్వ అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ ముఖ్యమంత్రి శ్రీ



రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు.

గుట్టపై చక్కనైన ప్రదేశంలో నిర్మించబడిన బాబా గారి దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమ పనులు ఆదివారం ప్రారంభమైనవి. ఈ కార్యక్రమంలో రామాలయం ఈవో దామోదర్ రావు, వేద పండితులు సన్యాసి శర్మగారు,హరినాథ్ బాబా దేవాలయ ఈవో శేషయ్య, భాజపా

నేత నాగేంద్రబాబు, భక్త రామదాసు సేవా సమితి విజయ గోపాల్, ఆలయ నిర్మాత వారసులు పాల్గొన్నారు.

బాబా గారి నూతన ఆలయం సర్వాంగ సుందరంగా భక్తులను ఆకర్షించే విధంగా ఆలయ పునర్నిర్మాణం జరిగే విధంగా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు. ఆలయ నిర్మాత పోలిశెట్టి రామదాసు గారి వారసులను తగువిధంగా గౌరవించాలని భక్తులు కోరుతున్నారు.

# రైతే దేశానికి వెన్నెముక..





- భద్రాద్రిలో వైభవంగా 'భూవరాహ మహాయాగం'
- రైతు బాగుంటేనే లోకం బాగుంటుంది: ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు
- దేశ చరిత్రలోనే మైలురాయిగా నిలిచే అద్భుత ఆధ్యాత్మిక ఘట్టం
- లక్ష మంది రైతులకు 32 దివ్య క్షేత్రాల 'మృత్తికా ప్రసాదం' పంపిణీ
- ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి పోటెత్తిన అన్నదాతలు

**జన సముద్రం న్యూస్ జూలై 7 భద్రాచలం:**

భద్రాద్రి దివ్య క్షేత్రంలో అన్నదాతల శ్రేయస్సును కాంక్షిస్తూ మూడు రోజుల పాటు నిర్వహించనున్న మహా యాగం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. క్షేత్రంలో కొలువై ఉన్న కల్పవృక్ష నారసింహ స్వామి వారి దివ్య సన్నిధిలో, నృసింహ ఉపాసకులు డా.కృష్ణ చైతన్య స్వామి ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక 'భూ వరాహ యజ్ఞం' శాస్త్రోక్తంగా ప్రారంభమైనది దేశ చరిత్రలోనే రైతుల కోసం ఇంతటి భారీ స్థాయిలో యాగం నిర్వహించడం ఇదే తొలిసారి కావడం విశేషం.

**32 దివ్య క్షేత్రాల మట్టితో ప్రత్యేక పూజలు..**

ఈ యాగంలో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్న 32 స్వయంభూ నృసింహ క్షేత్రాలు 9భూ వరాహ క్షేత్రాలు 108పుట్టల నుండి సేకరించిన పవిత్ర మృత్తికకు (మట్టికి) వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పవిత్ర మృత్తికా ప్రసాదాన్ని దాదాపు లక్ష మంది రైతులకు అందజేయనున్నారు. ఈ ప్రసాదాన్ని తమ పొలాల్లో చల్లుకోవడం వల్ల భూమి సుభిక్షమై పంటలు సమృద్ధిగా పండుతాయని భక్తుల బలమైన నమ్మకం ఇంతటి మహత్తర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు భూవరాహయజ్ఞఫలం ప్రతి రైతుకి ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ."రైతు బాగుంటేనే ఈ లోకం బాగుంటుంది. దేశానికి వెన్నెముక అయిన రైతు శ్రేయస్సు కోసం భద్రాద్రి గడ్డపై ఇలాంటి మహాయాగం జరగడం దేశ చరిత్రలోనే ఒక మైలురాయి అని ఒక రైతు బిడ్డగా, అన్నదాతల మేలు కోరి చేసే ఈ పవిత్ర యాగంలో పాల్గొనే అవకాశం దక్కడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు నిజంగా ఈ యాగం నా చిన్ననాటి జ్ఞాపకాలను మరోసారి గుర్తుచేసింది." అని భావోద్వేగంగా పేర్కొన్నారుయాగం ప్రారంభోత్సవంలో భాగంగా ఆలయ ప్రాంగణం భక్తిభావంతో పులకించిపోయింది. సుమారు లక్ష మంది రైతులకు ఈ మృత్తికా ప్రసాదాన్ని అందించే ఈ మహత్తర కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి వేలాదిగా రైతులు తరలివచ్చారు. లోకానికి అన్నం పెట్టే రైతు బాగుండాలని ఆకాంక్షిస్తూ ఈ యాగాన్ని సంకల్పించిన డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి కృషిని రైతులు, ప్రజాప్రతినిధులు ఘనంగా అభినందించారు.

మూడు రోజుల పాటు జరిగే ఈ మహాయాగం కోసం వచ్చే రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుతో పాటు, టిపిసీసీ జనరల్ సెక్రటరీ నాగసీతారాములు, సర్పంచ్ పూనెం కృష్ణ, పలువురు ప్రభుత్వ అధికారులు, రైతు నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో ఆవు, పెంపుడు కుక్క మృతి -- దామరలో విషాదం

- కరెంట్ షాక్ నుంచి తృటిలో తప్పించుకున్న రైతు కుమారుడు
- బాధిత కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని గ్రామస్తుల డిమాండ్

**ఎల్కతుర్తి, జూలై 7:(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామర గ్రామం కొత్తపల్లి శివారులో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా ఓ పాడి ఆవు, పెంపుడు కుక్క కరెంట్ షాక్‌కు గురై మృతి చెందిన విషాద ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు దారితీసింది.దామర గ్రామానికి చెందిన మంతుర్తి మొగిలి (తండ్రి కొమురయ్య) కుటుంబానికి సర్వే నెం. 524లో వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమిపై నుంచి వెళ్లే విద్యుత్ తీగలు చాలా కాలంగా కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయని రైతు తెలిపారు.పలుమార్లు విద్యుత్ తీగలు తెగిపోయినా, కొత్త తీగలు ఏర్పాటు చేయకుండా తాత్కాలికంగా అతికించి వదిలేస్తున్నారని విద్యుత్ శాఖపై ఆరోపించారు.మంగళవారం అకస్మాత్తుగా విద్యుత్ తీగ తెగి నేలపై పడటంతో మేత మేస్తున్న పాడి



ఆవు కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. రోజుకు సుమారు 10 లీటర్ల పాలు ఇస్తూ కుటుంబానికి ప్రధాన జీవనోపాధిగా ఉన్న ఆవు మరణించడంతో రైతు కుటుంబం తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూసింది. అదే సమయంలో అక్కడ కాపలాగా ఉన్న పెంపుడు కుక్క కూడా విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది.ఆవు లేవడం లేదని భావించి రైతు కుమారుడు చింటూ



దగ్గరకు వెళ్లి ముట్టుకోగా అతనికి కూడా విద్యుత్ షాక్ తగిలింది. అదృష్టవశాత్తూ అప్రమత్తమైన కుటుంబ సభ్యులు వెంటనే స్పందించడంతో అతడు ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు.ఈ ఘటనపై రైతులు, గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని ఆరోపించారు. "ఇంకెన్ని ప్రాణాలు పోతే అధికారులు స్పందిస్తారు అంటూ ప్రశ్నించారు.ఇప్పటికైనా విద్యుత్ శాఖ, ట్రాన్స్‌కో అధికారులు వెంటనే స్పందించి ప్రమాదకరంగా ఉన్న పాత విద్యుత్ తీగలను తొలగించి కొత్త తీగలు ఏర్పాటు చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.అదేవిధంగా మృతి చెందిన పాడి ఆవుకు తగిన నష్టపరిహారం అందించి బాధిత రైతు కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని గ్రామస్తులు, బాధిత కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# పద్మావతి నగర్ లో నూతన వాటర్ సప్లై పనులకు శంకుస్థాపన చేసిన మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జులై 8**

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అల్లాపూర్ లోని పద్మావతి నగర్ లో..13.5 లక్షల రూపాయలతో నూతన వాటర్ పైప్లైన్ పనులకు శంకుస్థాపన చేశారు ..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కెసిఆర్ పరిపాలనలో మంచినీటికీ ఎటువంటి కొరత లేకుండా చూసాం అని 20వేల లీటర్ల వరకు ఉచితంగా మంచినీరు అందించామని ఈ సందర్భంగా గుర్తు చేశారు.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కనీసం మౌలిక సదుపాయాలు.. ప్రజలకు అందించడంలో విఫలమయ్యారని. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ఆనాడు కెసిఆర్ ప్రారంభించిన ఎన్నో మంచి పథకాలకు స్వస్తి చెప్పారని. మహిళలకు 2500 ,తులం బంగారం ,ఇమాములకు బ్రాహ్మణులకు కనీసం ప్రోత్సాహకాలు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.. ఇప్పటికైనా కళ్ళు తెరుచుకుని నిరుపేదలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలు ,కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్



సభియా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షులు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి మరియు చట్టాలని ఇంప్లిమెంట్ చేయాలి

**జన సముద్రం న్యూస్ సికింద్రాబాద్ 7 జూలై**

ప్రతి మంగళవారం

టీ జి ఎస్ ఆర్ టి సి రాణిగంజ్ డిపోలో గల నవభారత నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశ కార్మికుల తలరాతను మార్చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి ఎస్సీ,ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం రోజున జ్ఞాన పూలమాల యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది బహుజన కార్మికులు ఏకమై కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరుగుతుంది261వారం

పూలమాలము ఇప్పిచ్చినవారు రాణిగంజ్ డిపో మేనేజర్ డి రామచంద్ర మంజుల కండక్టర్ జీవన్ శ్రామిక్ కే రవీందర్ మేకల రాజేందర్ సుద్దాల సురేష్ ఎం గోపి మరియు వెయ్యడం జరిగినది వారం వారం ప్రతి




ఒక్కరికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది ప్రతి ఒక్కరు జ్ఞాన పూలమాల వేయవచ్చును జై భీమ్ జై జై భీమ్

మా తలరాతలు మార్చిన మహనీయునికి పూలమాల వేస్తూ నివాళులు అర్పించిన కార్మికులు

# త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు:- ఏపీ సీఎం చంద్రబాబు

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ జూలై 7 జనసముద్రం న్యూస్**

కుప్పం నియోజకవర్గ శ్రేణులతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ

ఏపీలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. అన్ని స్థానాల్లోనూ గెలవాల్సిందేనని పార్టీ శ్రేణులకు స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గ శ్రేణులతో ఆయన సమావేశమయ్యారు. పనితీరు ఆధారంగానే పదవులు కేటాయిస్తామని తెలిపారు. 2029 ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి వచ్చి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి,

**● మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 7, 2026:**



ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. మంగళవారం లక్షెట్టిపేట పట్టణం, దండేపల్లి మండలంలోని మేదరిపేట గ్రామపంచాయతీ కార్యాలయం లలో ఏర్పాటు చేసిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం హెల్ప్ డెస్క్ లను సందర్శించి బూత్ స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజ్ ప్రక్రియ వేగవంతం చేసి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం దండేపల్లి, లక్షెట్టిపేట, జన్నారం మండలాల తహసిల్దార్ కార్యాలయాలను బి సెక్షన్ సూపరింటెండెంట్ తో కలిసి సందర్శించి సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం, భూభారతి పెండింగ్ దరఖాస్తులు, భూ సేకరణ సంబంధిత అంశాలపై కార్యాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారంలో భాగంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి భూభారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, విరాసత్ ఇతర సేవలను, భూ సంబంధిత సర్వీసులను నిబంధనల ప్రకారం వేగవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కరణ వేగవంతం చేయాలని తెలిపారు. భూ సేకరణ ప్రక్రియలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం విషయంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, కార్యాలయానికి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని, సర్టిఫికెట్లను నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహసిల్దారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలి,

**●రాష్ట్ర పంచాయతీరాజ్ ౘ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క),**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 7, 2026:**





రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక అమలును విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ ౘ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) తెలిపారు. మంగళవారం పంచాయతీరాజ్ ౘ గ్రామీణ అభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, కమిషనర్ దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు), జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు, జిల్లా పరిషత్ సీఈవో లతో తెలంగాణ గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక, వి బి జి రాంజీ చట్టం అమలు, 15వ ఆర్థిక సంఘం నిధులు సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ గ్రామపంచాయతీల అభివృద్ధిలో భాగంగా తెలంగాణ గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించడం జరిగిందని, ఈ ప్రణాళికపై జిల్లా స్థాయిలో జూలై 8 నుంచి 10వ తేదీ వరకు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో త్రాగునీరు, చెత్త సేకరణ, విద్యుత్ దీపాల ఏర్పాటు, కోతులు, కుక్కల బెడద నివారణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని తెలిపారు. గ్రామ పంచాయతీల అభివృద్ధిలో భాగంగా తెలంగాణ జలసిరి కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పొలానికి పంట కుంట, ప్రతి ఊరిలో ఊట కుంట ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఘన వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, చెత్త నుంచి సంపద సృష్టించాలని, సెగ్రిగేషన్ షెడ్లను సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. వి బి జి రాంజీ చట్టంపై అందరికీ అవగాహన కల్పించాలని, చట్టం ద్వారా గ్రామాల అభివృద్ధికి అంతర్గత ప్రణాళికలు కూడా సిద్ధం చేసుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయతీల పరిధిలో పురోగతిలో ఉన్న గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీలకు సమగ్ర అభివృద్ధి ప్రణాళిక, వి బి జి రాంజీ చట్టం, ఆర్థిక సంఘం నిధుల వినియోగం తదితర అంశాలపై సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి గణపతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగ్రో ఫార్మెట్రి కార్బన్ ప్రాజెక్ట్ పై అన్నదాతలుకు అవగాహన...

**●కుందుర్పి కుసుమ గిరి రైతు ఉత్పత్తి దారుల సంస్థ ఆధ్వర్యంలో...**

**కుందుర్పి జూలై ,7, జనసముద్రం న్యూస్ ;**





కర్నాటకలోని టూముకురు జిల్లా పావగడ తాలూకా లోని తిరుమణి గ్రామంలో మంగళవారం కుందుర్పి కుసుమ గిరి రైతు ఉత్పత్తి దారుల సంస్థ ఆధ్వర్యంలో అన్నదాతలకు
జిల్లాలోని అమలు చేయబడుతున్న వ్యవసాయ అటవీ అగ్రోఫారెస్ట్రీ కార్బన్ ప్రాజెక్ట్ పైన అవగాహన సదస్సు నిర్వహించారు. విటి గురించి చర్చించేందుకు తిరుమణి గ్రామంలో స్థానిక రైతులు భాగస్వాముల సంప్రదింపుల సమావేశం నిర్వహించారు..
ఈ సమావేశంలో ప్రతినిధులు
ఏఆర్ఎస్, డా. కిరణ్ సాగర్దా. వినయ్ పాటిల్,క్లీన్మ్యాక్స్ మనాలి, పవిత్ర, మనస్ సే ట్రీస్ ఎన్విరాన్మెంటల్ ట్రస్ట్ అనురాగ్, పౌలమి, ప్రాజెక్ట్ బృందం కుసుమగిరి రైతు ఉత్పత్తిదారుల సంస్థ, నరసింహమూర్తి, వారి బృందం సభ్యులు పాల్గొన్నారు.
ఈ సమావేశంలో రైతులకు అగ్రోఫారెస్ట్రీ కార్బన్ ప్రాజెక్ట్ గురించి సమగ్రంగా వివరించారు. ఇందులో మొక్కల నాటడానికి అందించే సహాయం, వ్యవసాయ విస్తరణ సేవలు ఫార్మ్ ఎక్స్టెన్షన్ సర్వీసెస్ ,అలాగే 40 సంవత్సరాల వరకు కొనసాగే దీర్ఘకాలిక పర్యవేక్షణ ప్రణాళిక గురించి తెలియజేసి అవగాహన కల్పించారు.
ప్రాజెక్ట్ మార్గదర్శకాల ప్రకారం, రైతులు నాటిన మొక్కల మనుగడ , సరైన నిర్వహణ ఆధారంగా కార్బన్ క్రెడిట్ ద్వారా లభించే ప్రయోజనాలను రైతులతో పంచుకుంటామని చెప్పారు.
రైతులు చురుకుగా పాల్గొని, మొక్కల నాటే నమూనాలు, అందించబడే సహాయం, మొక్కల నాణ్యత తదితర అంశాలపై ప్రశ్నలు అడినారు. రైతులు వ్యక్తం చేసిన అన్ని సందేహాలు, సూచనలకు ఈ సమావేశంలోనే సమగ్రంగా సమాధానాలు ఇచ్చారు.
ప్రాజెక్ట్ ఫీల్డ్ బృందం ప్రతి నెలా రైతుల పొలాలను సందర్శించి సాంకేతిక మార్గదర్శకాలు అందించడం, మొక్కల పెరుగుదలను పర్యవేక్షించడం, తలెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించడం ద్వారా ప్రాజెక్ట్ విజయవంతమైన అమలు ,దీర్ఘకాలిక స్థిరత్వాన్ని నిర్ధారిస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో అన్ని భాగస్వాముల చురుకుగా పాల్గొని విజయవంతంగా చేశారు. రైతులు ప్రాజెక్ట్ పట్ల సానుకూల స్పందన వ్యక్తం చేసి, దీని అమలుకు తమ పూర్తి సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 50మంది రైతులు పాల్గొన్నారు.

# బంగారు కుటుంబాలకు మందుల పంపిణీ...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జులై.07.**





మండలంలోని కూచికాయలపూడి, శేరీ కల్వపూడిలో పేద కుటుంబాల్లో వివిధ రుగ్మతలతో అనారోగ్యంతో బాధ పడుతున్న వారికి మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో నెలకు సరిపడా మందులను పంపిణీ చేశారు. పీ4(పబ్లిక్-- ప్రైవేట్ -- పీపుల్ -- పార్టనర్షిప్) ప్రాజెక్టులో భాగంగా క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు మండలంలోని దోకిపర్రు గ్రామంలో బంగారు కుటుంబాలకు ఈ మందుల సహాయం చేస్తున్నారని ఆ సంస్థ పీ4 ప్రాజెక్ట్ మేనేజర్ బి.చింతయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.రఘురామ్ పేర్కొన్నారు. పి4 ప్రాజెక్ట్లో భాగంగా మార్గదర్శి మెయిల్ కంపెనీ సహకారంతో ఏపీఎంఏఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో బంగారు మిత్రలు పాల్గొని కుటుంబ సభ్యులకు మందులను అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఈ సహాయం తమ ఆరోగ్య అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సమాజ సేవలో భాగంగా మెయిల్ క్రిష్ణారెడ్డి నిర్వహించిన ఈ కార్యక్రమం వేనోళ్ల కొనియాడబడుతుంది.

# ఎలక్ట్రిక్ స్టౌవ్‌ల పంపిణీ...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జులై.07.**



మండలంలోని అంగన్వాడీ కేంద్రాలకు ఎలక్ట్రిక్ స్టౌవ్‌లను మంగళవారం ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. విద్యుత్ సహాయముతో వినియోగించుకోవలసిన ఈ స్టౌవ్‌లను ప్రభుత్వం అంగన్వాడీలకు అందించినట్లు ఆయన పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు ఎన్నో రకాల మంచి వంటలను చేయవచ్చునన్నారు. అందుకే ప్రభుత్వం మంచి సౌకర్యాలను అందజేస్తుందన్నారు. వాటిని వినియోగించుకుని ప్రతి ఒక్క అంగన్వాడీకేంద్రంలో చేసేటు వంటి ఉద్యోగులు అందరు కూడా జాగ్రత్త వహించి పిల్లలకు ఎటువంటి ఇబ్బంది అనేది లేకుండా మంచి పేరుతో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అబ్దుల్ నసీరున్నీసా, అంగన్వాడీలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య





**●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 7, 2026:**

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల రాజీవ్ నగర్ లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల, వంటగది పనులను మండల విద్యాధికారి, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, ఏఈఈ (ఈడబ్ల్యూఐడీసీ), కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్, కార్పొరేటర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, పారిశుధ్య సౌకర్యాలు కల్పించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. కొనసాగుతున్న నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని తెలిపారు. విద్యార్థుల విద్యాభ్యాసం, వసతి, భోజనం, త్రాగునీరు, పారిశుధ్యం, ఇతర మౌలిక సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలలో ఉన్న డ్రైనేజీ సమస్యపై మున్సిపల్ అధికారులతో మాట్లాడి నిర్మాణ పనులను వేగవంతం చేసి వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు చేపట్టాలని, విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు.
అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్--2026 ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. బి.ఎల్.ఓ.లు నిర్వహిస్తున్న ఎన్యూమరేషన్ ఫారాల పూరింపు ప్రక్రియను పరిశీలించి, అక్కడికి వచ్చిన ఓటర్లతో మాట్లాడారు. ఓటరు వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు జాబితాలో నమోదు అయ్యేలా పారదర్శకంగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణను క్షేత్రస్థాయిలో పరిశీలించిన

**●జిల్లా కలెక్టర్.నిశాంత్ కుమార్**

**లక్కిరెడ్డిపల్లి , జనసముద్రం న్యూస్ జూలై 7**



ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మంగళవారం లక్కిరెడ్డిపల్లి మండలంలోని కోనంపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పోలింగ్ స్టేషన్ నెం. 8తో పాటు లక్కిరెడ్డిపల్లి టౌన్‌లోని పోలింగ్ స్టేషన్ నెం. 18ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న తీరు, హౌస్‌హోల్డ్ ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, వాటి ప్రదర్శన, నమోదు ప్రక్రియలను జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో ఒక్క అర్హత కలిగిన ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించ బడకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్ల వివరాలను సమగ్రంగా నమోదు చేయడంతో పాటు, కొత్తగా అర్హత పొందిన పేర్లు చేర్చడం, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి వివరాలు, మరణించిన ఓటర్ల సమాచారాన్ని ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నమోదు చేయాలని సూచించారు. సేకరించిన సమాచారాన్ని ఎలాంటి జాప్యం లేకుండా ఆన్‌లైన్‌లో డిజిటలైజేషన్ చేసి, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. ఓటరు జాబితా ఖచ్చితత్వమే ఎన్నికల పారదర్శకతకు పునాదిగా నిలుస్తుందని పేర్కొంటూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తూ గడువులోగా అన్ని పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించి, ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఈ ప్రత్యేక అవకాశాన్ని వినియోగించుకొని తమ ఓటరు వివరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు, చేర్పులు, సవరణలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు మరమ్మత్తులు చేపట్టండి,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 7, 2026:**



భీమారం గ్రామపంచాయతీ పరిధిలోని మూడో వార్డు, నాలుగో వార్డ్ ప్రజలు గ్రామ పంచాయతీ రోడ్ నుండి , ఆవుడం రోడ్డుపైకి వెళ్లే దగ్గర రోడ్డు బాగోలేనందున వెంటనే రోడ్డు రోడ్ మరమ్మతులు చేపట్టాలని, స్థానిక యువకులు, భీమారం సర్పంచ్ ఉష్కమల్ల విజయలక్ష్మి, గ్రామపంచాయతీ కార్యదర్శి పెద్దల మల్లేష్ కు, వినతి పత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో యువకులు పాల్గొన్నారు

# టీటీడీ చరిత్ర లో మొదటి సారి పేద మరియు సాధారణ భక్తురాలికి దక్కిన అరుదైన గౌరవం...

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ జూలై 7 జనసముద్రం న్యూస్**



తిరుమల న్యూస్:-
చెన్నైకి చెందిన శతాధిక వృద్ధురాలు నవనీతమ్మ జన్మ ధన్యమైంది. 116 ఏళ్ల వయసున్న సునీతమ్మ అలిపిరి మెట్ల మీద ఎక్కి స్వామివారి సన్నిధికి రావడం అనేది చరిత్రలో మొదటిసారి... ఇంతటి వృద్ధురాలు అలిపిరి మెట్లు ఎక్కి స్వామి కోసం వచ్చిందని తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆమెకు ప్రత్యేక ప్రవేశ దర్శనం కల్పించాలని ఆమెను విఐపి గానే పరిగణించాలని ఆదేశాలు జారీ చేశారు...
దీంతో టిటిడి ఆమెకు ప్రత్యేక ప్రవేశ దర్శనం కల్పించింది... ఆమెను బస చేసిన గది నుంచి ప్రత్యేక వాహనంలో తీసుకొచ్చారు... టీటీడీ సిబ్బంది 5 ఆమెను దగ్గరుండి ఆలయంలోకి ఉద్యోగుల ప్రవేశద్వారం నుంచి తీసుకెళ్లారు... స్వామి సేవకు ఆమెను ఒక్కదానిని తీసుకెళ్లి స్వామి సేవలో పాల్గొనేట్టు చేసి ఆ తర్వాత వేద పండితులు ఆశీర్వచనం చేసి, ప్రసాదం అందించి, సత్కరించి పంపించారు... తన జన్మ ధన్యమైందని సునీతమ్మ చెప్పింది...

# SIR ప్రక్రియపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి

**•మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**
**•కల్వకుర్తి ఎస్ఐఆర్ ఇన్‌చార్జి రజనిసాయి చంద్**

కల్వకుర్తి జనసముద్రం న్యూస్ జూలై 7





ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×= – రాజూవఎఖుశ్రీ ×త్వఅంఅజవ =వజఅంఅశీఅ) ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరగాలని, దీనిపై ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని కల్వకుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ అన్నారు. మంగళవారం కడ్తాల్ మండల కేంద్రంలో ఆయన నియోజకవర్గ ఎస్ఐఆర్ ఇన్‌చార్జి రజనిసాయి చంద్, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ గంపా వెంకటేష్ గుప్తా,స్థానిక నాయకులు మరియు బీఎల్‌ఏ లతో (దీూూ) కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్ల జాబితా ప్రక్షాళనకు చాలా ముఖ్యమైనదని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం, మరణించిన వారి పేర్లను తొలగించడం, చిరునామాలు మారిన వారి వివరాలను సరిచూడడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ూ×= ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరగాలని, ఎటువంటి తప్పులకు తావు లేకుండా బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించాలని సూచించారు.అదేవిధంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా తమ ఇంటికి వచ్చే సిబ్బందికి ప్రజలు సరైన సమాచారం అందించి, తమ ఓటరు వివరాలను సరిచూసుకోవాలని కోరారు. ఈ క్రమంలో అయన మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాణం అని, కొత్తగా 18 ఏళ్లు నిండిన యువత తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.కల్వకుర్తి నియోజకవర్గ ఎస్ఐఆర్ ఇన్‌చార్జి రజనిసాయి చంద్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియపై వస్తున్న సందేహాలను నివృత్తి చేసేందుకు క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ,పాండు నాయక్, స్థానిక నాయకులు సుదర్శన్ రెడ్డి,గంపా శ్రీనివాస్ గుప్తా, సిద్దిగారి వెంకటేష్, రాములు నాయక్,ఎర్రోళ్ల జంగయ్య,మాధారం మహేష్,గుడెపు మహేష్,సురేష్, బీఎల్‌వోలు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం -- పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న జన్మదిన వేడుకలు

జనసముద్రం న్యూస్ అమడగూరు 07/07/2026





కదిరి పట్టణంలో ఎమ్మార్పీఎస్ (వీశ్రూూ) మరియు వీజుఖీ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న గారి జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ సర్కిల్ నుండి బాబు జగ్జీవన్ రామ్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. తర్వాత కేక్ కట్ చేసి కార్యకర్తలు, నాయకులు ఆనందోత్సాహాల మధ్య వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా జి. నాగేంద్రనాథ్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పలక ఆంజనేయులు మాట్లాడుతూ ఉద్యమ ప్రస్థానాన్ని కొనియాడుతూ, ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఉద్యమాన్ని నిరంతరం ముందుకు నడిపిస్తున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న గారి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమాన హక్కుల సాధన కోసం ఎమ్మార్పీఎస్ చేసిన పోరాటం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచిందని తెలిపారు.ఎమ్మార్పీఎస్ సిద్ధాంతాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లి, బడుగు బలహీన వర్గాల హక్కుల సాధనకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. లిఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఏ జిల్లా అధ్యక్షులు పలక ఆంజనేయులు ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు జి నాగేంద్ర నాథ్ కదిరి డివిజన్ అధ్యక్షులు కే శ్రీనివాసులు ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షుడు విశ్వనాథ్ ఎమ్మార్పీఎస్ తలుపుల అధ్యక్షులు పకీరప్ప కాలసముద్రం అధ్యక్షులు రమేష్ తెలుగుదేశం నాయకులు జి చైతన్య శేషాద్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ మురుపూరి రాంప్రసాద్ మురుపూరి పవన్ బిజెపి నాయకులు మేకల నాగర్జున ఆశాది ప్రతాప్ జనసేన నాయకులు బాలాజీ కమ్యూనిస్టు పార్టీ నాయకులు భాస్కర్ విద్యార్థి సంఘం నాయకులు రాజు మురళి భార్గవ్ బాలు వేణు తేజ బాలాజీ మున్సిపల్ కార్మికులు తిరుప చిన్న భరత్ మరియు ఎమ్మార్పీఎస్, వీజుఖీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# వివాహ దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమం

**•నిరుపేద దివ్యాంగులునికి సిమెంట్ బస్తాల పంపిణీ**

జనసముద్రం న్యూస్ కోహెడ జూలై 7: ( కోహెడ ప్రసాదరావు)



వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిరుపేద దివ్యాంగుల వ్యక్తికి సిమెంట్ బస్తాలను వితరణ చేశారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు,లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 320జి జిల్లా పోయెట్రీ కోఆర్డినేటర్, ఫాస్ట్ జోనల్ చైర్పర్సన్, ఫాస్ట్ ప్రెసిడెంట్, లయన్ డాక్టర్ కోహెడ ప్రసాదరావు- శ్రీమతి జ్యోతి గార్ల వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ ఆధ్వర్యంలో వారి స్వగృహంలో కేక్ కట్ చేసి శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు .అలాగే లయన్ డాక్టర్ కోహెడ ప్రసాదరావు- శ్రీమతి జ్యోతి గార్లు ఒక నిరుపేద దివ్యాంగులు అయినా కోహెడకు చెందిన ధూంభాల వేణు గోపాల్ అనే అతను ఇల్లు నిర్మించుకుంటున్నందున ఆయనకు ఆర్థికంగా సహాయం చేయడానికి గాను తన వంతు సహాయంగా ఐదు సిమెంట్ బ్యాగుల ను వితరణ చేయుటకు గాన్ చెక్కు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ అద్యక్షులు లయన్ కందారపు ప్రసాద్, కార్యదర్శి లయన్ తూటి చంద్రారెడ్డి, ఫాస్ట్ జోన్ చైర్ పర్సన్స్ లయన్ దొమ్మాట జగన్ రెడ్డి, లయన్ పొన్నాల లక్ష్మణ్, సీనియర్ నాయకులు లయన్ పేర్యాల సుధాకర్ రావు, లయన్ డాక్టర్ బద్దం తిరపతి రెడ్డి, ఫాస్ట్ ప్రెసిడెంట్ లయన్ భీమ్ రెడ్డి రాజిరెడ్డి, లయన్ రామంచ రామచంద్రారెడ్డి, లయన్ జనగామ మధుకర్ రావు, లయన్ మ్యాకల సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జనం మధ్య జగ్గారెడ్డి, జయారెడ్డి జన్మదిన వేడుకలు ఘనం.





పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జయారెడ్డి జన్మదిన వేడుకలు సంగారెడ్డిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. డప్పు చప్పుళ్లు, వాయిద్యాలు, నృత్యాలతో వేడుకలు సందడిగా సాగాయి.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ, తన తల్లిదండ్రులు జమాయమ్మ, జగ్గారెడ్డిలు తనకు అదృష్టవంతమైన జన్మను ఇచ్చారని అన్నారు. “ఈరోజుతో నాకు 60 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ ప్రయాణంలో అవమానాలు, సన్మానాలు, కష్టాలు, సుఖాలు, అజ్ఞాతవాసం అన్నీ చూశాను. అదే నా జీవితం” అని పేర్కొన్నారు.తన తల్లిదండ్రులకు ఇతరులకు సాయం చేసే గుణం ఉండేదని, అదే గుణం తనకు కూడా వచ్చిందని చెప్పారు. ఆ కారణంగానే తన తండ్రి స్నేహితులు తన పేరును జగ్గారెడ్డిగా మార్చారని తెలిపారు. తన పుట్టిన రోజునే తన కుమార్తె జయారెడ్డి జన్మించడం ప్రత్యేకమైనవిషయమన్నారు.”జీవితం అంటే ఆడాలి, పాడాలి, ఆస్వాదించాలి, అనుభవించాలి. అయినా ఈరోజు కూడా రాజకీయ నాయకుడిగానే మాట్లాడతాను” అని అన్నారు రాజకీయంగా తనకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో పాటు రాష్ట్ర మంత్రులందరి సహకారం ఉందని పేర్కొన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని, గత ప్రభుత్వానికి ఇప్పటి ప్రభుత్వానికి స్పష్టమైన తేడా ఉందన్నారు. గతంలో ప్రజలు కలెక్టర్‌ను కలిసి సమస్యలు చెప్పుకునే పరిస్థితి లేదని, ఇప్పుడు నేరుగా అధికారులను కలిసి తమ సమస్యలు వినిపించే స్వేచ్ఛ ఉందని చెప్పారు.కాంగ్రెస్‌లో విభేదాలు సహజమే అయినప్పటికీ, సమస్యలను చర్చించి పరిష్కరించుకునే స్వేచ్ఛ ఉందని జగ్గారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఎప్పటికీ ప్రజాస్వామ్య విలువలను కాపాడే పార్టీ అని ఆయన పేర్కొన్నారు.

# అణు నిర్మాణాల గణిత నమూనాపై పరిశోధనకు పీహెచ్.డీ.



న్యూస్ :హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్,న గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని జైనా ప్రణవి డాక్టరేట్ కు అర్హత సాధించారు. ‘టోపోలాజికల్ సూచికలను ఉపయోగించి అణు నిర్మాణాల గణిత నమూనా రూపకల్పన: గ్రాఫ్ సైద్ధాంతిక విధానం’పై ఆమె పూర్తి స్థాయి పరిశోధక విద్యార్థిగా అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జె. విజయశేఖర్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ డాక్టరల్ పరిశోధన, గణనపరంగా అధిక శ్రమతో కూడిన క్వాంటం-రసాయన పద్ధతులపై ఆధారపడకుండా, అణు నిర్మాణాలకు నమూనా రూపొందించడానికి, వాటి భౌతిక, రసాయన ధర్మాలను కచ్చితంగా అంచనా వేయడానికి గ్రాఫ్ సిద్ధాంతం యొక్క అనువర్తనాన్ని అన్వేషిస్తుందని వివరించారు.
ఈ పరిశోధన, అలిఫాటిక్ కీటోన్లు, కొవ్వు ఆమ్లాలు, క్యాన్సర్ నిరోధక సమ్మేళనాలతో సహా వివిధ రకాల అణువులను విశ్లేషించడానికి టోపోలాజికల్ సూచికల ఆధారంగా గణిత నమూనాలను అభివృద్ధి చేసిందన్నారు. ఈ నమూనాలు బాష్పీభవన స్థానం, ద్రవీభవన స్థానం, మోలార్ ఘనపరిమాణం, ఎంథాల్పీ, పోలరైజేషన్ వంటి కీలక అణు ధర్మాలను అధిక కచ్చితత్వంతోవిజయవంతంగా అంచనా వేసినట్టు తెలిపారు.ఈ అధ్యయనం గ్రాఫ్ సిద్ధాంతాన్ని

# ప్రగడవరం లో గ్రామసభ

జనసముద్రం న్యూస్ చింతలపూడి వెంకట్ జులై07



ఏలూరు జిల్లా,చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామపంచాయతీ నందు ఈరోజు ఇంటి నిర్మాణం కొరకు దరఖాస్తు చేసుకున్న వారి అర్హుల అనర్హుల జాబితాను ప్రకటించుట కొరకు గ్రామసభ నిర్వహించడం జరిగినది...ఈ గ్రామ సభలో పంచాయతీ సెక్రెటరీ పి అప్పారావు హౌసింగ్‌రాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి. ఎక్స్ ఎంపీటీసీ కనమత రెడ్డి.రాజారెడ్డి, తాళ్లూరి.చంద్రశేఖర్ రెడ్డి, కోసన చంద్రబాబు, మరియు చీణూ కూటమి నాయకులు,ఇంటి నిర్మాణం కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ గ్రామసభను విజయవంతం చేయుట జరిగినది...

# బండ్లమూడి గార్డెన్స్ లో జరిగిన హెర్బల్ లైఫ్ ప్రోగ్రాం

జనసముద్రంన్యూస్, గుంటూరు, జూలై 7;





గుంటూరు పట్టణంలోని అమరావతి రోడ్డులో గల బండ్లమూడి గార్డెన్స్ లో హెర్బల్ లైఫ్ వారి ప్రోగ్రాం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి మరియు పలువురు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మన ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో చాలా చక్కగా వివరించారు.

# ద్వారకాతిరుమలలో వైభవంగా అభయాంజనేయ స్వామి వారి ఊరేగింపు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 7 ద్వారకాతిరుమల ప్రతినిధి.





హనుమజ్జయంతిని పురస్కరించుకుని మంగళవారం ద్వారకాతిరుమలలో శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది.తూర్పు వీధిలోని శ్రీ రామాలయంలో వేంచేసియున్న శ్రీ దాసాంజనేయ స్వామి వారి ఉత్సవ మూర్తిని, శ్రీ అభయాంజనేయ స్వామి వారిగా అలంకరించి క్షేత్ర పుర వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమాన్ని ద్వారకాతిరుమల దేవస్థానం మరియు గ్రామస్తుల సహకారంతో, నాయీ బ్రాహ్మణ సంఘం పెద్దల పర్యవేక్షణలో సభ్యులందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ వైభవోపేతమైన శోభాయాత్రలో నాయీ బ్రాహ్మణుల ‘నాధనీరాజనం’ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలను స్వీకరించి పునీతులయ్యారు. స్వామి వారి కృపకు అందరూ పాత్రులు కావాలని కోరుతూ, ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించినందుకు ద్వారకాతిరుమల దేవస్థానం కళ్యాణ కట్ట నాయీ బ్రాహ్మణ సంఘం పెద్దలకు మరియు సభ్యులకు భక్తజనం కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజలు గ్రామపంచాయతీకి సహకరించాలి,

**భీమారం సర్పంచ్ ఉష్క మల్ల విజయలక్ష్మి,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 7:




మంచిర్యాల జిల్లాలోనే అతిపెద్ద గ్రామపంచాయతీ అయినా భీమారం గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి భీమారం గ్రామపంచాయతీ పాలకవర్గం కృషి చేస్తున్నట్టు సర్పంచ్ ఉష్క మల్ల,విజయలక్ష్మి, అన్నారు, భీమారం గ్రామ ప్రజలు చెత్తాచెదారాన్ని డ్రైనేజీలలో వేయవద్దని, గ్రామపంచాయతీ సిబ్బందికి అందజేయాలని, వర్షాకాలంలో ప్రజలు వ్యాధులు దరిచేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే క్రమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు

# గుడ్లవల్లేరు పీఎస్‌కు మెయిల్ క్రిష్ణారెడ్డి బోలెరా బహూకరణ...

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జులై.07.





కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్) కింద గుడ్లవల్లేరు పోలీస్‌స్టేషన్‌ను మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి బోలెరా వాహనం బహూకరించారు. ఈ కార్యక్రమాన్ని మంగళవారం మచిలీపట్నంలోని మెయిల్ ప్రతినిధి కొమ్మారెడ్డి బాపిరెడ్డి చేతుల మీదుగా జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడుకు అందించారు. శాంతి భద్రతలను, ప్రజారక్షణ కాపాడుతూ, అకుంఠిత దీక్షతో విధులు నిర్వహిస్తున్న గుడ్లవల్లేరు మండల పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను సురక్షితంగా ఉంచడంలో ప్రధాన భూమిక పోషిస్తున్న గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్‌కు తమ సంస్థ రూ.13లక్షల విలువ గలిగిన బొలెరో వాహనాన్ని బహుకరించినట్లు బాపిరెడ్డి పేర్కొన్నారు. నూతనంగా బహకరించిన వాహనాన్ని జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో బాపిరెడ్డితో కలిసి ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ప్రారంభించారు. తమ పోలీసు శాఖకు వాహన సేవ అందించిన మెయిల్ క్రిష్ణారెడ్డికి కష్ణాజిల్లా పోలీస్ శాఖ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

# భారీ యాక్షన్ సన్నివేశాలతో

# చిరు-బాబీ సినిమా



చిరంజీవి హీరోగా బాబీ దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందుతోన్న విషయం తెలిసిందే. #Mega158 (వర్కింగ్ టైటిల్)గా ప్రచారంలో ఉన్న దీనిపై టీమ్ అప్‌డేట్ పంచుకుంది. షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోందని తెలిపింది. మునుపెన్నడూ చూడని భారీ యాక్షన్ సన్నివేశాలు ఉంటాయని.. చిరును కొత్త కోణంలో చూస్తారని వెల్లడించింది.రామ్-లక్ష్మణ్ మాస్టర్స్ సారథ్యంలో భారీ యాక్షన్ సన్నివేశాలు షూట్ చేస్తున్నారు. సినిమాకు ఈ సీన్స్ హైలైట్‌గా నిలవనున్నాయి. చిరు ఇందులో రిస్క్‌తో కూడిన స్టంట్స్ చేస్తున్నారని.. త్వరలో దీని టైటిల్ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు టీమ్ వెల్లడించింది. 'వాల్తేర్ వీరయ్య' విజయం తర్వాత చిరంజీవి - బాబీ కాంబోలో ఈ చిత్రం రానుండడంతో అంచనాలు నెలకొన్నాయి. ఇటీవలే పొల్లాచ్చిలో ఓ కీలక షెడ్యూల్‌ని పూర్తి చేసుకుంది. అక్కడ కొంత టాకీతో పాటు కొన్ని యాక్షన్ సీక్వెన్స్ కూడా తీసినట్లు ప్రచార చిత్రాన్ని కూడా విడుదల చేశారు.

# ఆ మూవీ సమయంలో నా అండాలు భద్రపర్చుకున్నా: కృతి సనన్

బాలీవుడ్‌లో వరుస చిత్రాలతో అలరిస్తోంది కృతి సనన్ . ఇటీవల 'కాక్‌టెయిల్2'లో అలీషాగా గ్లామర్ రోల్‌లో అదరగొట్టింది. ఈ క్రమంలో తాజాగా ఇచ్చిన ఓ పాడ్‌కాస్ట్‌లో ఆసక్తికర విషయాన్ని పంచుకుంది. 'మిమి'తో జాతీయ ఉత్తమ నటిగా అవార్డును అందుకున్న కృతి.. ఆ మూవీ చేస్తున్న సమయంలో తన అండాలను ఫ్రీజింగ్ పద్ధతిలో భద్రపరుచుకున్నట్లు తెలిపింది. అందుకు కారణాన్ని కూడా వివరించింది."ఈ విషయాన్ని మొదటిసారి మీతో పంచుకుంటున్నా. నా అండాలను ఫ్రీజ్ చేసి భద్రపరిచా. 'మిమి' కోసం బరువు పెరగాల్సి వచ్చింది. అందుకు తగిన విధంగా ఆహార పద్ధతులు పాటించాలి. దీంతో కడుపు ఉబ్బరం కూడా వచ్చేది. ఎలాగైనా బరువు పెరగడమే లక్ష్యంగా పెట్టుకున్నా. షూటింగ్ సమయంలో ఒకరు నాకు ఈ సూచన చేశారు. 'మీరు ఈ పని చేయగలిగితే మీ కోసం మీరు ఇచ్చుకునే అత్యుత్తమ బహుమతి' అని అన్నారు. అది నా మైండ్‌లో ఉండిపోయింది. షూటింగ్ మొదలైన తర్వాత బరువు పెరగాలని చెప్పినప్పుడు.. అండాలను భద్రపరచుకోవడానికి ఇదే సరైన సమయమనిపించింది" అని కృతి వెల్లడించారు.'మిమి'లాంటి పాత్రలు చేసే సమయంలో కొన్నిసార్లు హార్మోన్లకు సంబంధించిన ఇంజెక్షన్లు సైతం తీసుకోవాల్సి వస్తుంది. ఇది తాత్కాలిక కడుపు ఉబ్బరం, ఇతర ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. బరువు పెరగడం వల్ల అండాశయంపై ప్రభావం చూపిస్తుంది. భవిష్యత్‌లో గర్భం దాల్చాల్సి వచ్చినప్పుడు సమస్యలు ఎదురవుతుంటాయి. అందుకే ప్రస్తుతం చాలా మంది అండాలను ఫ్రీజింగ్ పద్ధతిని అనుసరిస్తున్నారు. ఇక 'మిమి' విషయానికొస్తే, తన కలలను నెరవేర్చుకోవడానికి డబ్బు కావాల్సి రావడంతో మిమి రాథోడ్ అనే యువతి అద్దె గర్భం (సరోగేట్) ఇచ్చేందుకు అంగీకరిస్తుంది. అయితే.. అనుకోని పరిస్థితుల్లో అమెరికన్ జంట మిమి కడుపులో ఉన్న బిడ్డను తీసుకునేందుకు ముందుకురారు. దీంతో మిమి ఏం చేసింది? పెళ్లి కాకుండా గర్భం దాల్చడంతో ఆమెకు ఎదురైన పరిస్థితులు ఏంటి? వాటిని దాటి బిడ్డకు జన్మనిచ్చిందా? లేదా? అన్నది చిత్ర కథ.



# 'సత్లుజ్'.. చూడాలి.. చూపించాలి..

## ఎన్‌కౌంటర్ చేయకూడదు: రామ్‌గోపాల్ వర్మ




ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసిన చిత్రం 'సత్లుజ్'. సెన్సార్ సమస్యల కారణంగా నేరుగా ఓటీటీలో విడుదల చేయగా.. ఆ తర్వాత దాన్ని తొలగించారు. ఈ మూవీని చూసిన దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ .. ఎక్స్ వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు."సత్లుజ్' మూవీ చూశా. ఇది సినిమా కాదు. ఎప్పటికీ నయం కానీ బలమైన గాయం. మన చరిత్రలోని చీకటి అధ్యాయాన్ని గుర్తు చేస్తుంది. దిల్జిత్ దొసాంజే గుండెలు బాదుకునేలా నటించలేదు. మనఃసాక్షికి అనుగుణంగా ఎంతో నిశ్శబ్దంగా చేసుకుంటూ వెళ్లాడు. అర్జున్ రామ్‌పాల్ నటన అదనపు బలాన్ని ఇచ్చింది. నేరాల్లో వ్యవస్థలు భాగమైన తీరును వాస్తవికతతో చూపించారు. ఈ సినిమాను సంచలనం చేయడం కన్నా.. ఒక ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా తీర్చిదిద్దారు. తెరపై అధికారిక ఫైళ్లు, దహన సంస్కారాల వివరాలు, గుసగుస సంభాషణలు వంటివి ఈ కథలోని తీవ్రతను తెలియజేశాయి. స్వలాభం కన్నా.. సత్యాన్ని వెల్లడించేలా తీర్చిదిద్దడంతో ఇది మరింత బలంగా తెరపై ఆవిష్కృతమైంది""ప్రజాస్వామ్యం తన పౌరులనే కబళించి, అందుకు సాక్ష్యాలు లేకుండా ఎలా తుడిచేస్తుందో సినిమాలో తెలియజేయడం సాధారణ విషయం కాదు. ఈ విషయంలో చిత్ర బృందం తనవంతు బాధ్యతను చక్కగా పూర్తి చేసింది. ఇదే నిజమైన కళ. ఇది నిజంగా అత్యంత ధైర్యవంతమైన ఫిల్మ్ మేకింగ్. ఈ సినిమా చాలా మందిని కలవరపెడుతుంది.. అవగాహన కల్పిస్తుంది.. ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. సత్యం, నిజాయతీని సినిమా మాధ్యమం ద్వారా చెప్పినప్పుడు అది 'సత్లుజ్' అవుతుంది. ఇలాంటి సినిమాను చూడాలి. చూపించాలి. చర్చించాలి. కానీ, సినిమాలో బాధితులను చేసినట్లు ఎన్‌కౌంటర్ చేయకూడదు. అధికారంలో ఉన్న వారందరికీ నా విన్నపం ఏంటంటే.. 'సత్లుజ్'లో జస్వంత్ సింగ్ ఖల్రా'ను చేసినట్లు ఈ సినిమాను చేయకండి. నిజాన్ని దాచాలనుకుంటే అది మరింత దృఢంగా మారుతుంది" అని వర్మ అన్నారు.

# జననాయగన్‌కు 'ఏ' సర్టిఫికెట్..

## ఎట్టకేలకు స్పందించిన నిర్మాణసంస్థ



తమిళనాడు సీఎం విజయ్ నటించిన చివరి చిత్రం 'జన నాయగన్'.. ఈ ఏడాది ప్రారంభం నుంచి వార్తల్లో ఉంటోంది. తాజాగా ఈ చిత్రం సెన్సార్ పూర్తయిందని.. 'ఏ' సర్టిఫికెట్ జారీ అయ్యిందని, జులై 23న విడుదల కానుందనే వార్తలు జోరుగా ప్రచారమయ్యాయి. కట్స్‌తో కూడిన ఓ సర్టిఫికెట్ కూడా నెట్టింట వైరల్ అయింది. దీనిపై నిర్మాణ సంస్థ ఎట్టకేలకు స్పందించింది."సోషల్ మీడియాలో షేర్ అవుతోన్న సెన్సార్ రిపోర్ట్ ఫేక్. బోర్డు ఈ చిత్రం (Jananayagan) చూసి మాకు కొన్ని సవరణలు సూచించింది. మేం ఆ మార్పులు చేస్తున్నాం. అవి పూర్తయ్యాక తిరిగి సెన్సార్‌కు పంపుతాం. త్వరలోనే ఈ పనులు పూర్తయి.. సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తామనే నమ్మకం ఉంది" అని నిర్మాణ సంస్థ తెలిపింది (Jananayagan Censor). హెచ్ వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో విజయ్‌కు (Vijay) జోడీగా పూజా హెగ్డే నటించారు.మరోవైపు ఈ సినిమా లీక్‌పై చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చెన్నై సైబర్ క్రైమ్ పోలీసులు పలువురిని అరెస్టు చేశారు. నిందితుల్లో కొందరు బెయిల్ కోరుతూ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆన్‌లైన్‌లో లీకైన 'జన నాయగన్' చిత్రాన్ని 1.20 కోట్ల మంది వీక్షించినట్లు ఈ సందర్భంగా పోలీసులు కోర్టుకు వివరించారు. నిందితులకు బెయిల్ మంజూరు చేస్తే ఆధారాలను గల్లంతు చేసే అవకాశం ఉందని తెలిపారు. ఈ వాదనలతో ఏకీభవించిన కోర్టు.. నిందితుల పిటిషన్లను తోసిపుచ్చింది.

# ఒకరి పేరు చెబితే మరొకరి గురించి అడుగుతారు: రూమర్స్‌పై అంజలి కామెంట్స్



ప్రస్తుతం తమిళ చిత్రం 'మగుడం' ప్రచారంలో బిజీగా ఉన్న నటి అంజలి .. తనపై వచ్చిన రూమర్స్ గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. హీరోలతో తాను రిలేషన్‌లో ఉన్నట్లు చాలా వార్తలు వచ్చాయని.. అవి ఎంతో బాధపెట్టినట్లు చెప్పారు. "నేను ఒకరి పేరు చెబితే, మీరు ఇంకొకరి గురించి అడుగుతారు. అందుకే నేను ఎవరి పేరూ చెప్పదలుచుకోలేదు. ప్రస్తుతం నా జీవితంలో ఎవరూ లేరు" అని అంజలి స్పష్టం చేశారు.తన స్కూల్ డేస్‌లో జరిగిన ఓ సరదా సంఘటనను అంజలి ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. స్కూల్ డేస్‌లో ఒక క్లాస్‌మేట్ తనకు వరుసగా ప్రపోజ్ చేసేవాడని తెలిపారు. "నువ్వు నాకు రాఖీ కట్టి చూడు' అంటూ అతడు నాకు సవాల్ విసిరాడు. దాంతో నేను ఏమాత్రం ఆలోచించకుండా నిజంగానే అతనికి రాఖీ కట్టేశాను. ఇక ఆ అబ్బాయి నా వెంట పడటం ఆపేస్తాడనుకున్నాను. కానీ, అక్కడ సీన్ రివర్స్ అయింది. వెంటనే రాఖీ తీసేసి నాకు ఇచ్చేసి వెళ్లిపోయాడు" అని చెప్పారు.

# 'బ్లాస్ట్'ని ప్రమోట్ చేస్తే.. 'పెద్ది'ని డ్యామేజ్ చేస్తున్నావు' అనేవారు: నాగవంశీ




ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై, బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకున్న సినిమాలెన్నో. ఇంకాస్త ప్రచారం చేసి ఉంటే, ఎక్కువమందికి చేరువయ్యేదని చాలా మంది అనుకుంటారు. ఇటీవల కాలంలో అలా వచ్చి వెళ్లిన చిత్రమే 'బ్లాస్ట్ జోన్' . అర్జున్, ప్రీతి ముకుందన్, అభిరామి కీలక పాత్రల్లో నటించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద అలరించింది. తెలుగులో ఈ మూవీని నాగవంశీ విడుదల చేశారు. ఆయన తాజా చిత్రం 'లెనిన్' ప్రమోషన్స్‌లో భాగంగా వరుస ఇంటర్వ్యూల్లో మాట్లాడారు. 'బ్లాస్ట్ జోన్'ను ప్రమోట్ చేయలేకపోవడానికి కారణంతో పాటు, అనేక విషయాలను పంచుకున్నారు."బ్లాస్ట్ జోన్' మూవీకి ప్రచారం చేసే సమయం లేదు. సరిగ్గా అప్పుడే 'పెద్ది' విడుదలైంది. నేను క్రాస్ ప్రమోషన్ చేస్తే, కావాలనే చేశాననే అవకాశం ఉంది. ఒకవేళ 'పెద్ది' విడుదల అయిన తర్వాత మొదలు పెడితే, 'సినిమాను డ్యామేజ్ చేయడానికి మైక్ పట్టుకున్నావా' అంటారు. పైగా ఆ చిత్ర నిర్మాత సతీశ్ కిలారు నాకు స్నేహితుడు. ఆయన బ్యానర్‌పై మొదటి సినిమా. 'బ్లాస్ట్' రెండు వారాల ముందు వచ్చి ఉంటే, ఇంకాస్త డబ్బులు వచ్చేవి. అయినా కూడా మంచి వసూళ్లు వచ్చాయి. ఓటీటీలోనూ మంచి టాక్‌ను తెచ్చుకుంది. రామ్‌చరణ్‌తోనూ సినిమా తీయాలని కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నా. ఎందుకో కుదరలేదు" అని అన్నారు.టికెట్ రేట్లు పెరగడం వల్ల ఆడియన్స్ తగ్గలేదని, దానికన్నా పాప్ కార్న్ ధరలకు భయపడి థియేటర్‌కు ప్రేక్షకులు రావడం లేదని నాగవంశీ అన్నారు. ఇటీవల కాలంలో ప్రేక్షకులు రివ్యూలు, రేటింగ్స్ కన్నా కూడా మౌత్ టాక్‌ను బట్టి వస్తున్నారని చెప్పారు. అందుకు ఉదాహరణ 'మా ఇంటి బంగారం' అన్నారు. ఇలాంటి ఫ్యామిలీ జానర్ మూవీలు తీస్తే, ప్రేక్షకులు తప్పక థియేటర్‌కు వస్తారని అభిప్రాయం వ్యక్తం చేశారు. పెద్ద హీరోల్లో ఒకరైనా ఏడాదికి ఒక ఎంటర్‌టైనింగ్ మూవీ తీయాలన్నారు. సిద్ధు జొన్నలగడ్డతో ఓ రూరల్ కామెడీ మూవీ తీస్తున్నట్లు తెలిపారు. ఇందులో హీరోకు ఓ సూపర్ నేచురల్ పవర్ ఉంటుందని వెల్లడించారు.



# భారత తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి 40వ వర్ధంతి

**కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :**
కీసర మండల అంబేద్కర్ సంగం అధ్యక్షులు కర్రె గణేష్, ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవ,కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ సంగం నేతలు, వివిధ పార్టీల నాయకులు గుర్తు చేసుకున్నారు.బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిది అని అన్నారు

# ఎర్రగుంటపల్లి పీహెచ్ సీ పరిధిలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలు



**జన సముద్రం న్యూస్ చింతలపూడి వెంకట్ జులై 07**
చింతలపూడి మండలం ఎర్రగుంటపల్లి లో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలు నిర్వహించారు. వైద్యులు డా. నరేష్, డా. గీత, డా. అఫ్రీన్ ఆధ్వర్యంలో
ఈ మాసోత్సవాలు నిర్వహించారు.
గ్రామంలో ఆరోగ్య కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు.
ఈ ర్యాలీలో ఎమ్ ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.
వర్షాకాలం ప్రారంభం కావడంతో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ఫీల్డ్ వర్కర్లు ప్రతి గృహాలను సందర్శించి వ్యాధి కారకాలైన దోమ లార్వాలను ధ్వంసం చేసే చర్యలు చేపట్టాలని సూచించారు.
మున్సిపల్ సిబ్బందిని కలుపుకొని వ్యాధి కారకాలను ధ్వంసం చేయటం సామాజిక బాధ్యతగా స్వీకరించాలని వైద్యులు కోరారు.
ఎవరికైనా జ్వరం లక్షణాలు కనబడితే దగ్గర్లోని పీహెచ్ సి ఎర్రగుంటపల్లి గాని, అర్బన్ హెల్త్ సెంటర్ చింతలపూడి గాని పంపించాలని వైద్యులు కోరారు.
ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి
పి శ్రీనివాసరావు, పబ్లిక్ హెల్త్ నర్స్ పి గంగారత్నం మిగతా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మందకృష్ణ జన్మదిన వేడుకలు



**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**
ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం అంగరంగ వైభవంగా
అందులో భాగంగ ఆమనగల్లు మండలంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ మందకృష్ణ మాదిగ.జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కావలి శ్రీశైలం మాదిగ.మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ మాదిగ జాతి కోసమే కాదు అన్ని వర్గాలకు అండగా నిలిచింది ఎలాంటి సమస్యలనైనా ఎమ్మార్పీఎస్ పరిష్కరించింది మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి లో పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు ఏబిసిడి వర్గీకరణ సాధించుకున్నాం కానీ మాదిగలు వర్గీకరణ పలాలను అందిపుచ్చుకోవాలి అంటే విద్యకు దూరం కావద్దు ఉన్నతమైన చదువులు చదివి వర్గీకరణ పనులను అందిపుచ్చుకోవాలని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు పల్లేటి జగన్ ,ఎమ్మార్పీఎస్ ఆమనగల్లు మండల అధ్యక్షులు కావలి శ్రీశైలం ఉపాధ్యక్షులు శ్రీరామ్ మాదిగ సోషల్ మీడియా కన్వీనర్ జంతుక విజయకుమార్ మాదిగ అధికార ప్రతినిధి మంద రాకేష్ మాదిగ ముర్తుజపల్లి గ్రామ అధ్యక్షులు ఒగ్గు రాజు. మాదిగ జంతుక జానయ్య. మాజీ వార్డ్ నెంబర్ సాయిలు మాజీ కౌన్సిలర్ సుండూర్ శేఖర్. గారు మాజీ కౌన్సిలర్ లక్ష్మణ్ . మాజీ కౌన్సిలర్ దుడ్డు కృష్ణ యాదవ్. ఎమర్పిఎస్ సీనియర్ నాయకులు మల్లెపోగు మల్లేష్. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు లండశీ చిన్న జంగయ్య. రాములు విక్టర్. సురేష్. శివ. జీవన్ రమేష్ .భాస్కర్ .భగవాన్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ భవన నిర్మాణ పనుల పరిశీలన



**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**
ఆమనగల్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న బీసీ బాలుర హాస్టల్ భవన నిర్మాణ పనులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. శిథిలావస్థకు చేరిన బీసీ బాలుర హాస్టల్ భవనాన్ని కూల్చి నూతనంగా అరబిందో ఫార్మా కంపెనీ సి ఎస్ ఆర్ నిధులు రు.4 కోట్లతో నూతన భవనం నిర్మిస్తున్నారు. నూతన భవన నిర్మాణం మొదటి అంతస్తు స్లాబ్ పనులను ఆమనగల్లు మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు. డిసిసి కార్యదర్శి వసుకుల మానయ్య, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీను నాయక్ తదితరులు పరిశీలించారు

# హాస్టల్ భవన నిర్మాణ పనుల పరిశీలన



**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**
ఆమనగల్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న బీసీ బాలుర హాస్టల్ భవన నిర్మాణ పనులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. శిథిలావస్థకు చేరిన బీసీ బాలుర హాస్టల్ భవనాన్ని కూల్చి నూతనంగా అరబిందో ఫార్మా కంపెనీ సి ఎస్ ఆర్ నిధులు రు.4 కోట్లతో నూతన భవనం నిర్మిస్తున్నారు. నూతన భవన నిర్మాణం మొదటి అంతస్తు స్లాబ్ పనులను ఆమనగల్లు మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు. డిసిసి కార్యదర్శి వసుకుల మానయ్య, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీను నాయక్ తదితరులు పరిశీలించారు

# మదనపల్లె సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట లేఖరుల అర్ధనగ్న నిరసన

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 07 జులై :-**



కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 396 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దస్తావేజు లేఖరులు ఆందోళనను ఉద్భృతం చేశారు. మదనపల్లిలో గత ఐదు రోజులుగా సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుటనిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం తరఫున ఎలాంటి స్పందన లేకపోవడంతో మంగళవారం నాడు సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు బైఠాయించి కంగేరి నందా ఆధ్వర్యంలో ఈ అర్థనగ్న ప్రదర్శన చేపట్టి తమ నిరసనను ఉధృతం చేశారు మరియు దస్తావేజు లేఖరుల

# రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మాదిగ జాతి పండగ

**- ఎమ్మార్పీఎస్ జెండా పుట్టినరోజు వేడుక**
**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మహాజననేత పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది**
**- ఖానాపురం లక్ష్మణ్ మాదిగ ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు**





**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిదిజులై 8**
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి హనుమంత సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించడం జరిగింది
మాదిగల ఆత్మ గౌరవాన్ని అస్తిత్వాన్ని గుర్తింపును తీసుకొచ్చిన జెండా ఎమ్మార్పీఎస్ పాలకుల వైఫల్యాలను ప్రతిపక్షాలు విస్మరించిన అంశాలను పార్టీలో పట్టించుకోని సమస్యలను ప్రధాన అస్త్రంగా చేసుకొని ప్రజల పక్షాన నిలబడి తమ పోరాటాల ద్వారా సమాజానికి అనేక సంక్షేమ పథకాలు అందించిన జెండా సమాజంలో నెలకొని ఉన్న సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలను నిర్మూలించి సామాజిక సమానత్వం సాధించడమే ఆశయంగాముందుకునడుస్తున్న జెండా ఎమ్మార్పీఎస్ అలాంటి ఉన్నతమైన జెండా జూలై 7న పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ సారధ్యంలో పుట్టి మూడు దశాబ్దాలుగా ప్రజల హృదయాల్లో నేటికీ సజీవంగా జీవించి నేడు 32వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం
మూడు దశాబ్దాల ఉద్యమానికి బాసటగా నిలిచిన సమాజానికి పట్టు విడవని సంకల్పంతో శ్రమించిన నాయకత్వానికి అసువులు బాసిన అమరవీరులను స్మరిస్తూ అండగా ఉన్న అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు కత్తెర దేవదాస్ అన్న గారు,ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రెసిడెంట్ మాజీ బడుగు లింగయ్య మాదిగ ,కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ మాదిగ,సెస్ డైరెక్టర్ కోటపల్లి సుధాకర్ మాదిగ గారు,కౌన్సిలర్ లింగంపల్లి గంగరాజు గారు,సీనియర్ నాయకులు,పంగ రవి మాదిగ,లింగంపల్లి మధుకర్, నే దూరి లక్ష్మణ్ మాదిగ,రాజయ్య మాదిగ వెంకటేష్ మాదిగ కుల బాంధవులు అందరూ తదితరులు పాల్గొన్నారు,
ఖానాపురం లక్ష్మణ్ మాదిగ ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు

# ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్

**జనసముద్రం న్యూస్ జులై:07**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:**
ఉబ్బనపల్లి ప్రసాద్ సుజాతనగర్ మండలంలో మంగళవారంజిల్లా కలెక్టర్ అంకిత్ పర్యటించి ప్రభుత్వ పాఠశాల పనితీరుతో పాటు ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను ఆకస్మికంగా పరిశీలించారు ముందుగా సుజాతనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్ విద్యార్థుల హాజరు బోధన తీరు మధ్యాహ్న భోజన పథకం అమలు భోజనం నాణ్యత పరిశుభ్రత వంటశాల నిర్వహణను పరిశీలించారు విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి నాణ్యమైన పోషకాహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకుని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందేలా ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదల పరిశుభ్రత మౌలిక సదుపాయాల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు అనంతరం సుజాతనగర్ మండలం రాఘవాపురం గ్రామంలోని పలు వార్డుల్లో ఇంటింటా చేపడుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ వివరాల నమోదు అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి బూత్ లెవల్ అధికారులు బీఎల్‌వోలు తో మాట్లాడారు
గ్రామంలో ఇప్పటివరకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాల వివరాలు విధులు నిర్వహిస్తున్న బీ ఎల్ వో ల సంఖ్య క్షేత్రస్థాయిలో



ఎదురవుతున్న సమస్యలపై కలెక్టర్ ఆరా తీశారు అధికారులు స్పందిస్తూ గ్రామంలో ఇప్పటివరకు 1,400 ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసినట్లు వివరించారు బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఫారాల పంపిణీతో పాటు ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ నిర్ణీత గడువులోగా ఫారాల సేకరణ చేపడుతున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పూర్తి పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు ప్రతి ఇంటిని బీ ఎల్ వో లు తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్యూమరేషన్ ఫారాలను అందజేయాలని ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు
ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని ఆదేశించారు ఓటర్ల నుంచి ఎన్యూమరేషన్ ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి అందులోని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు క్షేత్రస్థాయి లో



ఎదురవుతున్న సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సత్వర పరిష్కారం చూపాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు
ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే ఈ కీలక కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు అధికారులు బీ ఎల్ వో లు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించి ఓటర్ల జాబితా సవరణను నిష్పక్షపాతంగా పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు
ఈ పర్యటనలో తహసీల్దార్ కృష్ణప్రసాద్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కుసుమ హరినాథ్ బాబా దేవాలయం నిర్మాత కూడా రామదాసు గారే.








**జనసముద్రం న్యూస్ జూలై 7**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**
రామాలయానికి దక్షిణ దిక్కులో ఉండి శివాలయానికి సమీపంలో ఉన్న గుట్టపై శ్రీ కుసుమహర్నాథ్ బాబా దేవాలయం నిర్మాణం చేసి సుమారు 100 ఏళ్లు కావస్తోంది. హరినాథ్ బాబా గారి భక్తుడైన పోలిశెట్టి.రామదాసు గారు ఈ దేవాలయాన్ని నిర్మాణం చేయించారు. రిజిస్టార్ ఆఫీసులో ఉద్యోగం చేస్తున్న రామదాసు గారు రిజిస్టార్ ఆఫీస్ కు పని మీద వచ్చిన వారినిబాబా గారికి భూదానం చేయమని కోరుతూ ఉండేవారు. ఈ కారణంగా సుమారు 150 ఎకరముల భూమి హరినాథ్ బాబా గారి పేరున రిజిస్టర్ అయ్యింది. దీనిలో సుమారు 47 ఎకరముల భూమి భద్రాచలం పట్టణంలో నేఉన్నది. భద్రాచలం వచ్చిన భక్తుల లో అధిక శాతం రామాలయానికి అతి సమీపంలో ఉన్న కుసుమ హరినాథ్ బాబా దేవాలయాన్ని కూడాదర్శించుకుంటారు. రామదాసు బాబా గారి భక్తుడు కావడం వల్ల అనేక వ్యయ ప్రయాసలతో తన కష్టార్జితంతో పాటు భక్తుల సహాయ సహకారాలతో గుట్టపైన బాబాగారి దేవాలయం నిర్మాణం చేయడం జరిగింది. వందల కోట్ల రూపాయల వ్యయంతో భద్రాచలంరామాల యం పునరుద్ధరణ చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రామాలయంతో పాటు శ్రీ కుసుమ హరినాథ్ బాబా దేవాలయ పునరుద్ధరణకు ముందుకు రావడం ముఖ్యమంత్రి గారికి అభివందనలు తెలియజేస్తున్నట్లు బాబా గారి భక్తులు,
శ్రీ కుసుమ హరినాథ్ బాబా ధర్మకర్తల మండలి పూర్వ అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు.
గుట్టపై చక్కనైన ప్రదేశంలో నిర్మించబడిన బాబా గారి దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమ పనులు ఆదివారం ప్రారంభమైనవి. ఈ కార్యక్రమంలో రామాలయం ఈవో దామోదర్ రావు, హరినాథ్ బాబా దేవాలయ ఈవో శేషయ్య, భాజపా
నేత నాగేంద్రబాబు, భక్త రామదాసు సేవా సమితి విజయ గోపాల్, ఆలయ నిర్మాత వారసులు పాల్గొన్నారు.
బాబా గారి నూతన ఆలయం సర్వాంగ సుందరంగా భక్తులను ఆకర్షించే విధంగా ఆలయ పునర్నిర్మాణం జరిగే విధంగా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు. ఆలయ నిర్మాత పోలిశెట్టి రామదాసు గారి వారసులను తగువిధంగా గౌరవించాలని భక్తులు కోరుతున్నారు.

# కుందుర్పిలో ముగిసిన మెహరం వేడుకలు.





**కుందుర్పి జులై,7, జనసముద్రం న్యూస్ :**
మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక ఎగువగేరి,దిగువగేరిలో చివరిరోజు మంగళవారం మెహరం వేడుకలు ఘనంగా ముగిసాయి. ఈ క్రమంలోనే ఉదయం వేకువజామున సమయంలో పూజారులు, భక్తులు అస్సేన్ హుస్సేన్ దేవుళ్లకు చక్కెర బెల్లం పూజలతో చదివింపులు చేశారు.

అనంతరం పట్టాలు పూజారులు అగ్నిగుండంలోకి ప్రవేశించి నిప్పులను మూడు ప్రదర్శనలుతో చేసి భక్తి బావన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని తినిపించడానికి పుణ్యఫలం పొందడానికి విశేష సంఖ్యలో భక్తాదులు హాజరయ్యారు.

హుసేన్ హుస్సేన్ దేవుళ్ళను మేలతాళాలుతో గ్రామ వీధుల గుండా సయ్యద్ ఇబ్రహీం దర్గా వరకు ఊరేగింపు ప్రదర్శన జరిగింది. ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు స్వామివారిని గ్రామ చివర ఉన్న బావి వద్దకు జల్దికి తరలించారు. యువకులు తప్పట్ల మోదుతో కుణత కునచడం ఈ రెండు పీర్ల చావడీలు నుండి గ్రామ ప్రదాన వీధుల్లో కొనసాగింది. మొహరం వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ అధికారులు గట్టి బందోబస్తు చేపట్టారు. ఈ వేడుకలును తిలకించడానికి విశేష సంఖ్యలో భక్తులు తన గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# శరవేగంగా సర్ సర్వే



**మొగల్తూరు, జూలై 07 జనసముద్రం**
పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలంలో జగన్నాధపురం గ్రామంలో ఎస్ఆర్ సర్వే (సోషియో ఎకనామిక్ సర్వే) శరవేగంగా కొనసాగుతోంది.

ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే సిబ్బంది ఇంటింటికీ వెళ్లి కుటుంబాల వివరాలను నమోదు చేస్తున్నారు. సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలు, సామాజిక, ఆర్థిక పరిస్థితులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హతలు తదితర అంశాలను క్షుణ్ణంగా నమోదు చేస్తున్నారు. ప్రజలు కూడా సర్వే సిబ్బందికి సహకరిస్తూ అవసరమైన సమాచారాన్ని అందిస్తున్నారు. సకాలంలో సర్వే పూర్తయితే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు మరింత పారదర్శకంగా అందే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. జగన్నాధపురం గ్రామంలో సర్వే ప్రక్రియ 1554 మంది ఓటర్లకు 90% పూర్తయినట్లు గ్రామానికి చెందిన, బిఎల్ఓ లు బి ఎల్ ఏ లు వీఆర్వో జీ ప్రసాద్, కే చింతయ్య, విలేకరులకు తెలిపారు. అధికారులు నిర్దేశించిన గడువులోపు సర్వే పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు సంబంధిత సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో జగన్నాధపురం గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి పొన్నమండ సత్యనారాయణ పంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎదురెదురుగా రెండు బైకులు ఢీ - ముగ్గురికి గాయాలు



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, జూలై 7 ;**
ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొని ముగ్గురు గాయాలపాలైన ఘటన వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం – ముటుకూరు గ్రామాల మధ్య మంగళవారం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఓ వ్యక్తి తలకు, మెడకు గాయాలవ్వగా, ఓ వృద్ధురాలికి, మరో వ్యక్తి కి స్వల్ప గాయాలయ్యాయి. మాచర్ల నుండి ముటుకూరు వెళ్తున్న బైక్, ఒకతను పిన్నెల్లి గ్రామం నుండి యర్రబాలెం గ్రామానికి డబ్బులు వసూలు నిమిత్తం వస్తున్న క్రమంలో ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ఘటన జరిగింది. గాయపడిన వారిని హుటాహుటిన 108 వాహనంలో మాచర్ల పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి కి తరలించారు.

# వైసీపీ తుగ్లక్ పాలనతో ఏపీ రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది : నవులూరి శివారెడ్డి



నవులూరి శివారెడ్డి,అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

**జనసముద్రంన్యూస్, మాచర్ల, సత్తెనపల్లి నియోజకవర్గం, జూలై 7;**
కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని స్పష్టం చేస్తూ, సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే ప్రగతి పథంలోకితీసుకెళ్త న్నారని అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి పేర్కొన్నారు. గత వైసీపీ ఐదేళ్ల తుగ్లక్ పాలన వల్ల రాష్ట్రం దాదాపు 15 ఏళ్లు వెనక్కి పోయిందని మండి పడ్డారు. ఐదేళ్ళు ముఖ్యమంత్రి గా ఉండి కేవలం శిలాఫలకాలకే పరిమితమైన జగన్, ప్రజలు అధికారమిస్తే నమ్మిన వారికి తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తూ ఏం సాధించాలని అనుకుంటున్నారో వాళ్ళకే తెలియాలని, రాష్ట్రానికి నష్టం చేయాలంటే రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేసినట్లేనని శివారెడ్డి హితవు పలికారు

# నేల ఆరోగ్యమే అధిక దిగుబడికి పునాది

## కాకర్లలో రైతులకు నేల ఆరోగ్యంపోషకాల యాజమాన్యంపై శిక్షణ



**అర్ధవీడు, జూలై 7 (జన సముద్రం న్యూస్)**
అర్ధవీడు మండలం కాకర్ల గ్రామంలో ఆత్మ (ఎ టి ఎం ఎ) ఆధ్వర్యంలో రైతులకు నేల ఆరోగ్యం మరియు పోషకాల యాజమాన్యం అంశంపై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జి. శివగంగ ప్రసాద్ మాట్లాడుతూ రైతులు సాగుకు ముందు భూమిని లోతుగా దున్ని, తొలకరి వర్షాల సమయంలో పచ్చిరొట్ట ఎరువులు వేయడం ద్వారా నేల సారాన్ని పెంచుకోవాలని సూచించారు.

పశువుల ఎరువు, బాగా కుళ్లిన గొర్రెల ఎరువును వినియోగించడం వల్ల భూమి సారవంతం అవుతుందని తెలిపారు. అలాగే భూసార పరీక్షలు చేయించుకుని పోషక లోపాలను గుర్తించి, అవసరమైన ఎరువులను వినియోగించాలని సూచించారు. పంట విత్తే ముందు చివరి దుక్కిలో నత్రజని, భాస్వరం ఎరువులతో పాటు జింక్, మెగ్నీషియం వంటి సూక్ష్మ పోషకాలను వేయడం ద్వారా పోషక లోపాలను నివారించవచ్చని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏరువా వెంకటరెడ్డి మాట్లాడుతూ శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను పాటిస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడితో పాటు రైతులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వి.ఏ.ఏ. ఉమర్‌తో పాటు గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

# డౌనూరు ఆశ్రమ పాఠశాలలో విద్యార్థికి ప్రమాదం.

## చేయి విరగడంతో కేజీహెచ్‌కు రిఫర్-ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం.




**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది జూలై 7**
అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం జెర్రిల పంచాయితీ కొండ కింఛంగి గ్రామానికి చెందిన కొర్ర భరత్ కుమార్, కొయ్యూరు మండలంలోని డౌనూరు బాలుర ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. గత నెల 23వ తేదీ సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో పాఠశాల ఆవరణలో ప్రమాదవశాత్తూ కాలు జారి కింద పడటంతో ఎడమ చేయికి తీవ్ర గాయమైంది. అనంతరం వైద్య పరీక్షల్లో అతని ఎడమ చేయి విరిగినట్లు నిర్ధారణ అయింది. గాయపడిన సమయంలో పాఠశాలలో ఉపాధ్యాయులు ఎవరూ అందుబాటులో లేరని విద్యార్థి భరత్ కుమార్ తెలిపాడు. దీంతో తోటి విద్యార్థి ఒకరు అతడిని డౌనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లినట్లు వివరించాడు. ఆసుపత్రికి తరలించిన అనంతరం పాఠశాలలో పనిచేసే వంట సిబ్బంది ఫోన్ ద్వారా హెచ్‌డబ్ల్యూఓ కు సమాచారం అందించినట్లు తెలిపాడు. సమాచారం అందుకున్న హెచ్‌డబ్ల్యూఓ ఆసుపత్రికి చేరుకుని వైద్య సిబ్బందితో మాట్లాడినట్లు, ఈ సందర్భంగా తన చేయి విరిగిన విషయాన్ని పాఠశాల వార్డెన్‌కు తెలియజేసినట్లు భరత్ కుమార్ వెల్లడించాడు. తొలుత విద్యార్థిని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న తండ్రి కొర్ర నీలకంఠం అక్కడికి చేరుకుని ఎక్స్‌రే పరీక్ష చేయించగా, అందుకు రూ.3,000 వరకు ఖర్చు చేసినట్లు తెలిపారు. అయితే పాఠశాల వార్డెన్ మాత్రం మందుల కొనుగోలు కోసం కేవలం రూ.195 మాత్రమే అందజేసినట్లు ఆయన ఆరోపించారు. నర్సీపట్నం ఆసుపత్రిలో నిర్వహించిన పరీక్షల్లో భరత్ కుమార్ ఎడమ చేయి విరిగినట్లు వైద్యులు నిర్ధారించి, మెరుగైన చికిత్స కోసం విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రి కి రిఫర్ చేశారు. అయితే కేజీహెచ్‌కు రిఫర్ చేసిన తర్వాత కూడా పాఠశాల వార్డెన్ కనీసం నర్సీపట్నం కాంప్లెక్స్ వరకు కూడా తోడుగా రాలేదని విద్యార్థి తండ్రి కొర్ర నీలకంఠం ఆరోపించారు. నర్సీపట్నం నుంచి విశాఖపట్నం కేజీహెచ్ వరకు తన కుమారుడు చేయి నొప్పిని భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రయాణించాడని, ఆ సమయంలో పాఠశాల తరఫున ఎవరూ వెంట రాలేదని తెలిపారు. అంతేకాకుండా, కేజీహెచ్‌లో విద్యార్థిని చేర్చారా లేదా అనే విషయాన్ని తెలుసుకునేందుకు కూడా వార్డెన్ గానీ, పాఠశాల సిబ్బంది గానీ ఒక్కసారి కూడా ఫోన్ చేసి ఆరా తీయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేజీహెచ్‌లో సరైన సహకారం అందకపోవడంతో తనకు తెలిసిన వ్యక్తుల సహాయంతో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో కుమారుడిని చేర్పించానని తెలిపారు. తన వద్ద కనీసం ఒక్క రూపాయి కూడా లేకపోవడంతో పలువురిని ప్రాధేయపడి ఆర్థిక సహాయం తీసుకుని కుమారుడి చేతికి చికిత్స చేయించాల్సి వచ్చిందని, ఇప్పటివరకు మొత్తం సుమారు రూ.35 వేల వరకు ఖర్చు అయ్యిందని పేర్కొన్నారు. అయితే ఈ మొత్తం వ్యవహారంలో పాఠశాల యాజమాన్యం నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం గానీ, ఇతర సహకారం గానీ అందలేదని ఆరోపించారు. ప్రైవేట్ ఆసుపత్రిలో కుమారుడిని చేర్పించిన నాలుగు రోజుల తర్వాత మాత్రమే పాఠశాల వార్డెన్ ఫోన్ చేసి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగారని నీలకంఠం తెలిపారు. పదిరోజులు హాస్పిటల్ లోనే ఉన్నామన్నారు. అలాగే వైద్యులు పది రోజుల తర్వాత చేతికి కట్టిన కట్టును విప్పేందుకు తిరిగి ఆసుపత్రికి తీసుకురావాలని సూచించారని చెప్పారు. అయితే అందుకు అవసరమైన ఖర్చు భరించే స్థోమత కూడా తన వద్ద లేకపోవడంతో మళ్లీ అప్పు చేసి కుమారుడిని ఆసుపత్రికి తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. "నా కుమారుడి చేయి విరిగి ఇంత పెద్ద ప్రమాదం జరిగినా పాఠశాల యాజమాన్యం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా బాధాకరం. నా కుమారుడిలా మరే విద్యార్థి ఇలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి" అని భరత్ కుమార్ తండ్రి కొర్ర నీలకంఠం విజ్ఞప్తి చేశారు. విద్యార్థి గాయపడిన సమయంలో బాధ్యతగల సిబ్బంది అందుబాటులో లేకపోవడం, తోటి విద్యార్థులే ఆసుపత్రికి తరలించాల్సి రావడం, చికిత్స ఖర్చులన్నీ తల్లిదండ్రులే భరించాల్సి రావడం, రిఫర్ చేసిన తర్వాత కూడా పాఠశాల యాజమాన్యం నుంచి తగిన సహకారం అందలేదన్న ఆరోపణలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, అత్యవసర వైద్య సేవలు, సిబ్బంది బాధ్యతల నిర్వహణపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, విద్యార్థి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం నిర్మాణానికి రూ.40లక్షలు మంజూరు

## మాచర్ల శాసనసభ్యులు జూలకంటి ఆధ్వర్యంలో నూతన దేవాలయాలు అభివృది



**జనసముద్రం న్యూస్పల్నాడు జిల్లా ప్రతినిధి**
తిరుమల తిరపతి దేవస్థానం శ్రీవారి ట్రస్ట్ సేవ ఆధ్వర్యంలో కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామంలోని పొట్టి శ్రీరాములు (వడియరాజులు బీసీ) కాలనీలో 30సెంట్లులో నిర్మించనున్న లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నూతన నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరైనట్లు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామాలలో నూతన దేవాలయాలు నిర్మాణాలకు తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ ఎంతగానో సాయం అందిస్తుందని అయన అన్నారు.. తమ ముందు చూపుతో మాచర్ల నియోజకవర్గంలో నూతనంగా ఆరు దేవాలయాల నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ సేవలో భాగంగా నూతన నిర్మాణానికి అన్ని పర్మిషన్లను మంజూరు చేయించిన ఘనత శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికే దక్కిందని రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి పంగులూరి. పుల్లయ్య అన్నారు. మాచర్ల నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గ రూపురేఖలను మార్చేసిన ఘనత జూలకంటి బ్రహ్మానంద రెడ్డిదే అని అన్నారు. రానున్న గత మూడు సంవత్సరాల్లో కూడా అనేక అభివృద్ధి పనులకు ముందు అంచనాలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి ఇప్పటికే తీసుకెళ్లడం జరిగిందని ఆయన అన్నారు. మాచర్ల నియోజకవర్గం గతంలో అభివృద్ధి లేక పల్నాడు జిల్లాలో మాచర్ల నియోజకవర్గం వెనకబడింది. అలాంటి వెనకబడిన మాచర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలోకి తీసుకెళ్లేందుకు శ్రీకారం చుట్టారని పంగులూరి పుల్లయ్య అన్నారు. అలాగే నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సహకారంతో.. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో వెల్దుర్తి,దుర్గి, కారంపూడి మండల ప్రజల కల వరికిపూడిశేలతో రైతుల పంటలకు నీళు అందించే విధంగా కృషి చేస్తున్నారునీ ఆయన గుర్తు చేశారు

# గిరిజన నిరుద్యోగ యువతి యువకుల కుytc శిక్షణా కేంద్రంలో ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశాలు.



**జనసముద్రం న్యూస్ జూలై 7**
**బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా**
గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న YTC శిక్షణా కేంద్రంలో 18 నుండి 33 సంవత్సరాల వయస్సు గల ఎస్టీ యువతీ, యువకులకు మాత్రమే ఉచిత శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

జావా, పైథాన్, స్పోకెన్ ఇంగ్లీష్ అండ్ సాఫ్ట్ స్కిల్స్,బ్యూటీషియన్ కోర్సు, సెల్ఫ్ ఎంప్లాయ్ టైలర్ సీట్లు మిగిలి ఉన్నాయని ఉచిత భోజనం & వసతి శిక్షణ అనంతరం సర్టిఫికెట్, ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు.

ఆసక్తిగల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు జూలై 18వ తేదీ లోగా తమ లగేజ్‌తో నేరుగా YTC శిక్షణా కేంద్రానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే తరగతులు ప్రారంభమవుతాయనిఆయన తెలుపుతూ మరిన్ని వివరాల కొరకు 7993102529 అని మెసేజ్ పంపవచ్చునని లేదా ఫోన్ ద్వారా సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆయన అన్నారు.

# చింతపల్లిలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి





**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూలై 7**
**అల్లూరి జిల్లా చింత పల్లి, మంద కృష్ణ మాదిగ ,జన్మదిన వేడుకలు**
సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ పోలీట్ బ్యూరో సభ్యులు ముమ్మడివరపు చిన్న సుబ్బారావు, మాదిగ,
ఎమ్మార్పీఎస్ అల్లూరి జిల్లా అధ్యక్షులు మోర్త బుజ్జిబాబు మాదిగ ఆధ్వర్యంలో,
అల్లూరి జిల్లా మాదిగలందరూ హనుమాన్ జంక్షన్ నుండి పోలీస్ కూడలి వరకు ర్యాలీగా బయలుదేరి వెళ్లి మానవహారం చేశారు,
అక్కడ అంబేద్కర్ విగ్రహానికి, అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలు వేసి పెద్దలు నివాళులర్పించారు,
అక్కడ నుంచి చింతపల్లి అంబేద్కర్ కాలనీ లో మందకృష్ణ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలి మాదిగ దండోరా జెండాను ఆవిష్కరించి జెండాను ఎగరవేశారు,
ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో మాదిగలు చాలా వెనకబడి ఉన్నారని మాదిగల అందరూ కలిసి మాదిగల హక్కుల కోసం ఐక్యతగా కలిసి పోరాడి మందకృష్ణ మాదిగ ద్వారా ప్రభుత్వానికి తెలియపరచి గిరిజన ప్రాంతంలో గిరిజన చట్టాలు హక్కులకు భంగం కలగకుండా మన హక్కులను మన సాధించుకుందామని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు, ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి అరకు పార్లమెంట్ గౌరవ అధ్యక్షులు కుందూరు రాజు, ఎంఎస్పి పార్టీ నియోజవర్గం ఇంచార్జ్ చిందాడ అప్పారావు(చిన్న) ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి నాయకురాలు చిందాడ జయలక్ష్మి ఎంపీటీసీ,
ఎం జి ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుందూరు అప్పలరాజు, ఎమ్మార్పీఎస్ పాడేరు నియోజకవర్గం అధ్యక్షులు ముసురుపాము ధారబాబు, ఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీఎస్ మహిళ నాయకురాలు చిందడ అపర్ణ, ఎమ్మార్పీఎస్ సమైక్య మహిళా నాయకురాలు చిందాడ రాజు, చింతపల్లి మండల అధ్యక్షులు పెదపూడి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఉప్పాటి చిన్నప్పారావు, ఎం ఎస్ పి ప్రధాన కార్యదర్శి కుందూరు వెంకట్రావు,మండల ప్రెసిడెంట్ ఎమ్మెస్ పి చిందాడ అప్పారావు, ఎమ్మార్పీఎస్ మహిళా సమైక్య నాయకురాలు సలికి కుమారి, ఎమ్మార్పీఎస్ నాయకురాలు గడ్డం సోమరాజు, గజ్జలపు సాయి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమం లో నాయకులు గా ఏర్పాటు చేయడం జరిగింది,
ఈ కార్యక్రమన్ని పోలీస్ ప్రొటెక్షన్ తో ఘనంగా విజయవంతంగా జరిపించారు.

## ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయింపుపై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే జూలకంటి

### శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ.65 లక్షల మంజూరు


జూలకంటి బ్రహ్మానందరెడ్డి,
మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు.


**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, జూలై 7;**
నియోజకవర్గ పరిధిలో పురాతన ఆలయాల అభివృద్ధికి టీటీడీ వారి శ్రీవాణి ట్రస్టు ద్వారా భజన మందిరాల నిర్మాణం పథకం కింద రాష్ట్ర దేవాదాయ శాఖ రూ.65 లక్షల నిధులు మంజూరు చేస్తూ.. పరిపాలన ఉత్తర్వులు ఇవ్వడంపై మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రెంటచింతల మండల పరిధిలోని రెంటాల గ్రామంలో శ్రీమదేలయ్య స్వామి వారి ఆలయానికి రూ.10 లక్షలు, తుమృకోట గ్రామంలో శ్రీ సర్వేశ్వర స్వామి వారి ఆలయానికి రూ.15 లక్షలు, కారంపూడి మండల పరిధిలోని ఒప్పిచర్ల గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానానికి రూ. 40 లక్షలు నిధులు మంజూరు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయని ఆయన మీడియాకు తెలిపారు. ఇప్పటికే పురాతన ఆలయాలైన మాచర్ల శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానం, సత్రశాల శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానం, రెంటాల శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని చెప్పుకొచ్చారు. పగలూ ప్రతీకారాలతో వెనకబడిన ఈ ప్రాంతంలో ఆధ్యాత్మికత శోభిల్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలయాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని వివరించారు. ఒకవైపు అభివృద్ధి,సంక్షేమం మరోవైపు ఆధ్యాత్మికత పరిఢవిల్లేలా నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన నవులూరి శివారెడ్డి


నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, జూలై 7;**
ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు కు కృషి చేసిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. రెంటచింతల మండలంలోని రెంటాల గ్రామంలో శ్రీ మదేలయ్య స్వామి వారి ఆలయానికి 10 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయటం పై శివారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు చేసిన శ్రీవాణి ట్రస్ట్ వారికి, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి సదా రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణం ను తక్షణమే ఆపేసి నేరుగా ప్రధాన రహదారి కి అనుసంధానం చేయాలి : నవులూరి శివారెడ్డి


నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

**జనసముద్రంన్యూస్, సత్తెనపల్లి నియోజకవర్గం, జూలై 7 ;**
2500 కుటుంబాలు కల్గిన సత్తెనపల్లి మండలంలోని కంకణాలపల్లి గ్రామంలో ప్రధాన రహదారి కి అనుసంధానంగా 'యు' ఆకారం కలిగిన అండర్ గ్రౌండ్ రైల్వే బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. ఈ 'యు' ఆకారపు బ్రిడ్జి వలన ప్రజల రాకపోకలకు, మొక్కజొన్న రైతుల వాహనాలకు ఇబ్బంది కల్గుతుందని గ్రామస్తులు రెవెన్యూ అధికారుల వద్ద వాపోయిన నేపథ్యంలో తక్షణమే బ్రిడ్జి నిర్మాణం ఆపాలని అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి కోరారు. వారి ఆవేదనను అర్థం చేసుకొని 'యు' ఆకారపు బ్రిడ్జి నిర్మాణం ఆపివేస్తారని కోరుకుంటున్నాను అని

## 396 జీ.ఓ తక్షణమే రద్దు చేయాలి... దస్తావేజు లేఖర్లు



**జనసముద్రం న్యూస్ చింతలపూడి వెంకట్ జులై 07**
ఏలూరు జిల్లా, చింతలపూడి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని
దస్తావేజు లేఖరులు, సహాయకులు, డీటీపీ ఆపరేటర్లు మరియు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం సభ్యులుచింతలపూడి సబ్ రిజిస్టర్(503) కార్యాలయంలో జీవో 396, 30-06-2026 ప్రకారం రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను లను పీపీపీ విధానంలో ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ 07-07-2026 నుండి 08-07-2026 వరకు రెండు రోజులు పెన్ డౌన్ నిరసన చేస్తున్నామని, ఈ ఉత్తర్వుల వలన గత 30 సంవత్సరాలుగా ప్రభుత్వానికి సేవలు అందిస్తున్న దస్తావేజు లేఖరులు, స్టాంప్ వెండర్లు, డీటీపీ ఆపరేటర్ల ఉపాధి ప్రశ్నార్థకంగా మారిందని రిజిస్ట్రేషన్ శాఖను ప్రైవేటీకరణ చేయడం వలన ప్రజలకు సేవలు కూడా కష్టతరమవుతాయి.
మా వృత్తిని మరియు ఉపాధిని కాపాడుకొనుట కొరకు, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ సపరేజిస్టర్ వారికి మెమోరండం అందజేశారు

## యర్రబాలెం గ్రామంలో దోమల మందు స్ప్రే చేసిన హెల్త్ అధికారులు







**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, జూలై 7;**
డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో శనివారం హెల్త్ అధికారులు ఇంటింటికీ తిరిగి దోమల మందు స్ప్రే చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నలబోతుల రవి మరియు పలువురు హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో సొసైటీ సేవలు

### సొసైటీ చైర్మన్ నిప్పులేటి తారకరామారావు







**మొగల్తూరు జూలై 7 జనసముద్రం**
మొగల్తూరు సహకార సంఘ కార్యాలయం నందు సహకార వారోత్సవాలు ముగింపు సందర్భంగా సంఘ అధ్యక్షులు నిప్పులేటి తారక రామారావు పలు విషయాల వెల్లడించారు. సొసైటీ ఆవరణలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మొక్కలు నాటే కార్యక్రమం వారం రోజుల క్రితం చేపట్టమని సొసైటీలో రైతులకు కావాల్సిన ఎరువులు యూరియా, పటాస్, 10 26, రైతులకు సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని సుమారు 586 బస్తాలు 4 లక్షల రూపాయల విలువ గల ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతుల ఉపయోగించుకోవాలని కోరారు. తాము అధికారం చేపట్టిన తర్వాత రెండు కోట్లు రైతు నేస్తం లోన్లు, 50 లక్షలు అగ్రికల్చర్ లోన్లు, 30 లక్షల గోల్డ్ లోన్లు, 40 లక్షల వరకు ఫిక్స్ డిపాజిట్లు సేకరించినట్లు తెలిపారు. గతంలో గ్రాముకు నాలుగువేల రూపాయలు ఇచ్చే గోల్డ్ లోన్ 8 వేలకు పెంచినట్లు తెలిపారు. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ చొరవతో బోర్డు సభ్యులు మైలాబత్తుల రాంబాబు, కౌరు నాగేశ్వరరావు, మరియు సహకార సిబ్బంది సహకారంతో ఈ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు సంఘ అధ్యక్షులు నిప్పులేటి తారక రామారావు తెలిపారు. డిసిసిబి బ్యాంక్ స్టాఫ్ మరియు ఆప్ కాప్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు సహకారం అందిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో మూడు కోట్ల ఓవర్ డ్యూ వల్ల కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ఇబ్బంది కలుగుతుందని ఈ వ్యవహారం 51 ఎంక్వయిరీలో కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సీఈవో చింతపల్లి శ్రీనివాస్, సంఘ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చెయ్యండి ఎమ్మార్వో సారు ..!!





**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ జూలై 7 జనసముద్రం న్యూస్**
తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం, రైల్వే కోడూరులో యదేచ్చగా భూఆక్రమణల పర్వం కొనసాగుతూనే ఉన్నట్లుగా కనపడుతుంది. స్థానికులు, ప్రజలు ,వివిధ ప్రజాసంఘాల నాయకులు ,పత్రికలు ఎవరు ఎంత మొత్తుకుంటున్న అధికారుల తీరు భూ కబ్జాదారుల ఆగడాలు మారడం లేదు. ప్రభుత్వంలోని కొందరు పెద్దల అండదండలతో అధికారులను భయపెట్టి ,ప్రలోభ పెట్టి, తాయిలాలు పంచో ...ఏదో విధంగా తమ పంతం నెగ్గించుకున్నట్టు కనపడుతోంది...! పట్టణంలోని పగడాల పల్లె కు సంబంధించి ఆర్టీసీ బస్టాండ్ అప్రోచ్ రోడ్డు అనుకుని ఉన్న 54/1 సర్వే నెంబర్ 14 సెంట్స్ భూమికి రెక్కలు వచ్చి చాలా కాలం అయ్యింది... ఈ విషయాన్ని దాదాపు నెల రోజులుగా ప్రజలు రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకువచ్చినా లాభం లేకపోతోంది...!! ప్రభుత్వ స్థలాల్లో హెచ్చరిక బోర్డులు పెట్టమని ప్రభుత్వంలోని రెవిన్యూ డిపార్ట్మెంట్ పెద్దలు కు, కలెక్టర్ మొత్తుకుని చెబుతున్న స్థానిక అధికారుల కు చీమకుట్టినట్టు అయినా లేదు..! సరి కదా.. ఆ విషయం అసలు తమ పరిధిలో లేనట్టు.. ఉదాసీనంగా ఉంటూ ఆ సదరు ఆక్రమణ స్థలాల్లో హెచ్చరిక బోర్డులు పెట్టడానికి కూడా తీరిక లేనట్లు, చూసి చూడనట్లు ఉంటున్నారు... పగడాల పల్లె సర్వేనెంబర్ 54 / 1 భూమికి సంబంధించి ఈరోజు జనసేన పార్టీ నాయకులు.. "ఉత్తరాది శివకుమార్ మరియు దళిత నాయకులు కూనీ నాగరాజు".. రైల్వేకోడూరు తహసిల్దార్ కి ఆక్రమణ స్థలంలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయవల్సిందిగా కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు... ఈ సందర్భంగా ఉత్తరాది శివకుమార్ మాట్లాడుతూ ఈ స్థలాన్ని బినామీ పేర్లతో స్థానిక ముఖ్య నాయకుడి కుమారుడు తెర వెనుక ఉండి నడిపిస్తున్నట్లు ఉండడం వలన...!! ఈ విషయంలో అధికారులు..." మీనమేషాలు".. లెక్కిస్తున్నట్లు ఆరోపించారు... ఈ విధమైన ఆరోపణలు రైల్వే కోడూరు మండలం మరియు నియోజకవర్గంలోని మిగతా మండలాల లో కూడా వినిపిస్తున్నాయి. కాబట్టి ఈ ఆరోపణలపై ఒక నివేదికను తయారు చేస్తున్నట్టు, ఆ నివేదికను ముఖ్యమంత్రి కి, ఉప ముఖ్యమంత్రి కి ,రెవిన్యూ మినిస్టర్ కి ,రెవెన్యూ కార్యదర్శి కి , మరియు తిరుపతి జిల్లా కలెక్టర్ కు త్వరలో అందజేయనున్నట్లు తెలిపారు. సామాన్య ప్రజలు కూడా తమ పరిధిలో ఉన్న భూ ఆక్రమణలను ధైర్యంగా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు... ఇటువంటి వ్యవహారాలతో ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తూ ఉంటే చూస్తూ ఊరుకునేది లేదని.. ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. త్వరలో భూ ఆక్రమణలుపై కార్యాచరణను ప్రకటించబోతున్నట్టు తెలిపారు. దయచేసి అధికారులు వారి పరిధిలో వారి విధులను నిర్వహిస్తే ఈ విధమైనటువంటి తప్పులు జరగవు... ప్రజలకు కూడా అధికారులపై నమ్మకం కలుగుతుంది అపోహలు తొలగిపోతాయి అని ఆయన అన్నారు.
కోడూరు పట్టణంలో ముఖ్య కూడళ్లలో భూ అక్రమాలపై ఎక్కువగా చర్చ జరుగుతుండడం దురదృష్టకరం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ వ్యవహారాలు భవిష్యత్తులో ఏ మలుపు తిరుగుతాయో వేచి చూడాల్సి ఉంది అంటూ చెప్పుకొచ్చారు..

ఈ విషయమై ఎమ్మార్వో నీ వివరణ కోరగా ఎన్క్రోచ్మెంట్ లో ఉన్న ప్రభుత్వ భూమిని అంగనవాడి స్కూల్ కి గాని, లేదా గవర్నమెంట్ స్కూల్ కి గాని ఇవ్వడం జరుగుతుంది...! అపోహాలు వద్దు అంటూ చెప్పుకొచ్చారు..!!

## ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి

### రేణిగుంట డి.ఎస్.పీ. శ్రీ. వై. శ్రీనివాసరావు..!

- ప్రజల భద్రతే పోలీసు శాఖ ప్రధాన లక్షణం...! రోడ్డు ప్రమాదాల నివారణలో ఆటో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని...
- "రేణిగుంట డి.ఎస్.పీ. శ్రీ. వై. శ్రీనివాసరావు తెలిపారు"..!!





**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ జులై 7 జనసముద్రం న్యూస్**
తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్ నందు డి.ఎస్.పి శ్రీనివాసులు ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ఆటో డ్రైవర్లు ఎల్లప్పుడూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, నిర్ణీత వేగ పరిమితిలోనే వాహనాలు నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. రోడ్డు కూడళ్లు, పాఠశాలలు, ఆసుపత్రులు మరియు జనసమ్మర్థం ఉన్న ప్రాంతాల్లో అత్యంత అప్రమత్తంగా వాహనాలు నడపాలని కోరారు... ఈ సూచనలు సాధారణ రోడ్డు భద్రతా మార్గదర్శకాలతో అనుగుణంగా ఉన్నాయి. ప్రతి ఆటోలో చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ (పి సి యు) ధ్రువపత్రాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. వాహనం బ్రేకులు, లైట్లు, ఇండికేటర్లు మరియు టైర్లను తరచూ తనిఖీ చేసి రోడ్డు యోగ్యంగా ఉంచాలని సూచించారు. ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని, మహిళలు, వృద్ధులు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు లేదా డయల్-112కు సమాచారం అందించాలని కోరారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని డి.ఎస్.పీ. శ్రీనివాసరావు పేర్కొన్నారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

# విలేఖరులు కావలెను

http://www.janasamudram.com

జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..




జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

సంప్రదించండి..
9494184136


Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram